# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 257 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, గురువారం 30-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,





దానికి వ్యతిరేకంగా మా పోరాటం కొనసాగుతుంది : ప్రియాంకాగాంధీ



పెండింగ్‌లో రిజిస్ట్రేషన్‌లు: మంత్రి నారాయణ

## సీఎం వల్లే ముప్పు నివారించగలిగాం



- తుపానును ఎదుర్కోవడానికి యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు అద్భుతంగా సమాయత్తం చేశారని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.
- తుపాను సహాయక చర్యలను ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశతో కలసి ఆయన పర్యవేక్షించారు. మిగతా 2లో

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు

# ఏరియల్ సర్వే

పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి తొలి దశలో సాయం

ఇళ్లకు వెళ్లే ముందు బాధితులకు నేరుగా నగదు అందజేత

విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ

గత వారం కోస్తాంధ్రను అతలాకుతలం చేసిన మొంథా తుపాను

ఐదు జిల్లాల్లో హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే

బాపట్ల, పల్నాడు, కృష్ణా, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో పరిశీలన

కోనసీమ జిల్లా ఓడలరేవులో ల్యాండ్ కానున్న సీఎం

భూమార్గంలో నీట మునిగిన పంట పొలాల పరిశీలన

తుపాను నష్టాన్ని స్వయంగా అంచనా వేయనున్న ముఖ్యమంత్రి

మొంథా తుపాను కారణంగా నిరాశ్రయులైన బాధితులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.

తుపాను ప్రభావంతో పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వారికి తక్షణ ఆర్థిక సాయం అందించాలని కీలక నిర్ణయం తీసుకుంది.

### తుపాను బాధితులకు ఆర్థికసాయం ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

### మొంథా తుపాను బాధితులకు ఏపీ ప్రభుత్వం ఆర్థిక సాయం

### ప్రతి వ్యక్తికి రూ.1000, కుటుంబానికి గరిష్ఠంగా రూ.3000

మొంథా తుపాను కారణంగా నిరాశ్రయులైన బాధితులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. తుపాను ప్రభావంతో మిగతా 2లో

భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం ఇప్పటికే ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పిస్తోంది.




## తుపాను బాధితులకు సాయం చేయండి




- మొంథా తుపానుపై షర్మిల స్పందన
- సహాయక చర్యల్లో పాల్గొనాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు
- రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అండగా నిలవాలని సూచన

మొంథా తుఫాను సృష్టిస్తున్న విపత్కర పరిస్థితుల్లో ప్రభావిత ప్రాంత ప్రజలకు అండగా నిలవాలని మిగతా 2లో

## త్వరలోనే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

ఒప్పందంపై డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన

నెలల తరబడి చర్చలకు తెరపడనున్న వైనం



భారత్, అమెరికా మధ్య చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందంపై త్వరలోనే సంతకాలు జరగనున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. తన ఆసియా పర్యటనలో చివరిగా మిగతా 2లో

## భారత్‌తో లోతైన చర్చలే జరిపాం: చైనా

చైనా-భారత్ నడుమ సరిహద్దు సమస్య పరిష్కారం దిశగా మరో కీలక అడుగు పడింది.



చైనా-భారత్ నడుమ సరిహద్దు సమస్య పరిష్కారం దిశగా మరో కీలక అడుగు పడింది. ఇరు దేశాల సైన్యాలు ఈ మేరకు లోతైన చర్చలే జరిపినట్లు చైనా రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం అధికారికంగా ప్రకటించింది. మిగతా 2లో

## గాజాపై భీకర దాడికి నెతన్యాహూ ఆదేశం

గాజా ప్రాంతంపై భీకర దాడులు చేపట్టాలని సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ తెలపగా, అలాగైతే బందీల మృతదేహాల అప్పగింత ఆలస్యమవుతుందని హమాస్ హెచ్చరించింది.



టెల్‌అవీవ్: గాజా ప్రాంతంపై భీకర దాడులు చేపట్టాలని సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ తెలపగా, అలాగైతే బందీల మృతదేహాల అప్పగింత మిగతా 2లో

## ప్రజలు ప్రభుత్వ ఆదేశాలను పాటించాలి



- మొంథా తుపాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందునా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క ఆదేశించారు.
- మొంథా తుపాను ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో ఆమె బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.
- అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, అత్యవసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా ఆదేశించారు.

మొంథా తుపాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందునా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క మిగతా 2లో

## రైతులకు నష్టం లేకుండా

# జాగ్రత్తలు తీసుకోవాలి

ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతేమొంథా ప్రభావం అధికంగా ఉన్న జిల్లాలల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై హైడ్రా, జీహెచ్‌ఎంసీ వెంటనే స్పందించాలి

ప్రపంచ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్ నగరయు వేదిక కావాలనేది తన సంకల్పం

హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్ సిటీ, హైదరాబాద్‌లో చిత్రీకరణ జరిగేలా బాధ్యత తీసుకుంటానన్న సీఎం

మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

వాయుగుండం ప్రభావంపై ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుని, వారికి దిశానిర్దేశం చేశారు

వరి కోతల సమయం కావడంతో పాటు పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మొంథా తుపాను ప్రభావం అధికంగా ఉండగా, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### మొంథా తుపాను ప్రభావంపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా

### ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయండి

### ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను రంగంలోకి దింపండి

### అధికారంలోకి వచ్చిన వెంటనే గద్దర్ పేరు మీద అవార్డులను ప్రవేశపెట్టాం



నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లకు మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు.

మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాయుగుండం ప్రభావంపై ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడి వివరాలు మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ఖరీదైన ప్రాంతమే కానీ వారి బాధలు వర్ణనాతీతం



- జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దీపక్ రెడ్డి తరఫున ఈటల రాజేందర్ ప్రచారం
- జూబ్లీహిల్స్‌లో మురికి కాలువలు, దుర్వాసన, గతుకుల రోడ్లు కూడా కనిపిస్తాయన్న ఈటల
- బస్తీల్లోని ప్రజల బాధలు వర్ణనాతీతమన్న ఈటల రాజేందర్

జూబ్లీహిల్స్ అంటే హైదరాబాద్ నగరంలో అత్యంత ఖరీదైన ప్రాంతమే అయినప్పటికీ, ఇదే నియోజకవర్గంలోని బస్తీల్లో ప్రజల బాధలు వర్ణనాతీతమని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ అన్నారు. మిగతా 2లో

## తుపాను ప్రభావిత ప్రాంతాల్లో

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### లాలూయాదవ్, రాహుల్‌గాంధీ అక్రమార్కులకు రక్షకులు

ప్రజలకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ విజ్ఞప్తి

సహాయ, పునరావాస చర్యల్లో ప్రజలకు అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపు

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ వచ్చేనెల 4కు వాయిదా




మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమతంగా ఉండాలని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు.

## రాజకీయాల్లో ప్రస్తుతం ఏ సీటు ఖాళీగా లేదు



లాలూయాదవ్, రాహుల్‌గాంధీ అక్రమార్కులకు రక్షకులు

నితీశ్ బీహార్ సీఎంగా, కేంద్రంలో మోదీ ప్రధానిగా ఉంటారన్న అమిత్ షా

మరోవైపు, తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించిన మహాఘట్‌బంధన్

బీహార్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో ప్రస్తుతం మిగతా 2లో

# బీసీ హాస్టల్ విద్యార్థుల రక్షణకు చర్యలు

### 24 గంటలూ హాస్టళ్లలో ఉండాలి

మొంథా తుఫాన్ నుంచి బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లో చదువుకునే విద్యార్థుల రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు.

తుఫాన్ తీవ్రంగా ఉండే ప్రాంతాల్లోని విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు స్పష్టంచేశారు.



## త్వరలోనే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

దక్షిణ కొరియాలో ఉన్న ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ తాజా ప్రకటనతో ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య ఒప్పందం ఖరారవడం ఇక లాంఛనమేనని తెలుస్తోంది.కొన్ని నెలలుగా ఈ ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం, ఇరు దేశాల మధ్య టారిఫ్‌లకు సంబంధించిన వివాదాల కారణంగా ఈ చర్చలు ముందుకు సాగలేదు. ఈ నేపథ్యంలో ట్రంప్ మాట్లాడుతూ.. "నేను భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకుంటున్నాను. ప్రధాని నరేంద్ర మోదీ అంటే నాకు ఎంతో గౌరవం, ప్రేమ ఉన్నాయి. మా మధ్య గొప్ప సంబంధం ఉంది" అని పేర్కొన్నారు.భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించుకోవడానికి అంగీకరించడంతో, భారత వస్తువులపై విధిస్తున్న 50 శాతం టారిఫ్‌ను 16 శాతానికి తగ్గించడానికి అమెరికా ఒప్పుకున్నట్లు గతవారం వార్తలు వచ్చాయి. ట్రంప్, మోదీ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ తర్వాత ఈ పురోగతి సాధ్యమైనట్లు సమాచారం. ఈ ఒప్పందంలో భాగంగా జన్యుమార్పిడి చేయని అమెరికన్ మొక్కజొన్న, సోయామీల్ దిగుమతులను పెంచేందుకు భారత్ అంగీకరించే అవకాశం ఉంది.ఇదే సమయంలో ప్రధాని మోదీని ప్రశంసలతో ముంచెత్తిన ట్రంప్, భారత్-పాకిస్థాన్ మధ్య మే 10న జరిగిన కాల్పుల విరమణ ఘనతను మరోసారి తన ఖాతాలో వేసుకున్నారు. అయితే, ట్రంప్ వాదనలను భారత్ ఇప్పటికే పలుమార్లు ఖండించింది.

## భారత్‌తో లోతైన చర్చలే జరిపాం: చైనా

ఢిల్లీ వర్గాలు ఈ ప్రకటనను ధృవీకరించాల్సి ఉంది.పశ్చిమ సరిహద్దు ప్రాంతాల నిర్వహణపై కీలక చర్చలు జరిగాయని చైనా రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. భవిష్యత్తులో సైనిక , దౌత్య మార్గాల ద్వారా చర్చలు కొనసాగించేందుకు ఇరు దేశాలు అంగీకరించినట్లు తెలిపింది. ఈ సమావేశం అక్టోబర్ 25వ తేదీన భారత వైపు ఉన్న ఒక నిర్దిష్ట సమావేశ స్థలంలో జరిగినట్లు తెలుస్తోంది. అయితే.. ఇదే తరహాలో జూలైలో కూడా లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ పరిసర ప్రాంతాల్లో పరిస్థితులపై చర్చలు జరిగాయి. చైనా ఈ చర్చలను కూడా "స్పష్టమైన"విగా పేర్కొంది. ఆ సమయంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ.. సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుతంగా, సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని.. ద్వైపాక్షిక సంబంధాలు క్రమంగా సాధారణ స్థితికి చేరుతున్నాయని తెలిపింది.2020లో గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణలో 20 మంది భారత సైనికులు, నలుగురు చైనా సైనికులు మరణించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి సైనిక మోహరింపుతో నాలుగేళ్ల పాటు ఉద్రిక్త పరిస్థితులే కొనసాగాయి. అయితే.. 2024 అక్టోబర్‌లో కుదిరిన ఒప్పందం తర్వాత ఇండియా-చైనా సంబంధాలు మెరుగవుతున్న సూచనలు కనిపించాయి. ఈలోపు.. భారత ప్రధాని నరేంద్ర మోదీ , చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య తియాంజిన్‌లో షాంగై సమ్మిట్ సందర్భంగా చారిత్రక సమావేశం జరిగింది. .

## గాజాపై భీకర దాడికి నెతన్యాహూ ఆదేశం

ఆలస్యమవుతుందని హమాస్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 10న అమెరికా మధ్యవర్తిత్వంతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అమలు ప్రశ్నార్థకంగా మారింది. దక్షిణ గాజాలోని రఫాలో తమ బలగాలపై హమాస్ మంగళవారం కాల్పులు జరిపిందని ఇజ్రాయెల్ ఆరోపించింది. అంతేకాకుండా, ఇప్పటికే స్వాధీనం చేసుకున్న బందీ అవశేషాలను మళ్లీ అప్పగించిందంటూ హమాస్‌ను తప్పుబట్టింది. ఒప్పందాన్ని హమాస్ ఉల్లంఘించిందని స్పష్టమవుతోందని, బదులుగా గాజాపై భీకర దాడులు చేపట్టాలని ప్రధాని నెతన్యాహూ ఆదేశించారు. అయితే, నెతన్యాహూ హెచ్చరిక కారణంగా మంగళవారం దొరికిన మరో బందీ మృతదేహాన్ని అప్పగింత ఆలస్యమవుతుందని హమాస్ తెలిపింది. ఇప్పటికీ 13 మంది బందీల మృతదేహాలు హమాస్ వద్ద ఉన్నట్లు అంచనా.

## ప్రజలు ప్రభుత్వ ఆదేశాలను పాటించాలి

ఆదేశించారు.మొంథా తుపాను ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో ఆమె బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, అత్యవసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా ఆదేశించారు. పలు చోట్ల రైళ్లు నిలిపివేసిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని, ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు తీర్చాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయరాదని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని సీతక్క కోరారు. తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకూడదన్నారు.

## జూబ్లీహిల్స్ ఖరీదైన ప్రాంతమే కానీ వారి బాధలు వర్ణనాతీతం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఆయన నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేరుకే ఇది జూబ్లీహిల్స్ అని, కానీ ఇక్కడ కూడా మురికి కాలువలు, దుర్వాసన, గతుకుల రోడ్లు కనిపిస్తాయని అన్నారు.ఏ పేదవాడిని కదిలించినా తమను పట్టించుకునే వారే లేరని బాధపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్‌ల విషయంలో నిన్న బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అదే గతి పడుతుందని అన్నారు. 40 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ ఎలా ఉందో.. ఇప్పుడు కూడా అలాగే ఉందని ఎద్దేవా చేశారు.మంత్రుల మధ్య ఏమాత్రం సమన్వయం లేదని ఈటల రాజేందర్ అన్నారు.

## తుపాను బాధితులకు సాయం చేయండి

ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.తుపాను ప్రభావంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని షర్మిల సూచించారు. "ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించే విషయంలో మన నాయకులు ముందుండాలి. ప్రాణనష్టం జరగకుండా చూడటం మనందరి బాధ్యత" అని ఆమె పేర్కొన్నారు. ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవడమే మన కర్తవ్యమని తెలిపారు.మరోవైపు, మొంథా తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా జనజీవనం స్తంభించిపోయింది. రహదారులు చెరువులను తలపిస్తుండగా, అనేక లోతట్టు ప్రాంతాలు, కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. దీంతో అధికార యంత్రాంగం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## సీఎం వల్లే ముప్పు నివారించగలిగాం

తుపానును ఎదుర్కోవడానికి యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు అద్భుతంగా సమాయత్తం చేశారని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.తుపాను సహాయక చర్యలను ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశతో కలసి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి యంత్రాంగానికి దిశా నిర్దేశం చేసి, అన్ని విధాలుగా సంసిద్ధుల్ని చేశారని చెప్పారు. ఆ సన్నద్ధత కారణంగానే తుపానును సమర్థవంతంగా ఎదుర్కొని, ఆస్తి ప్రాణ నష్టాలను నివారించ గలిగామని చెప్పారు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని, లోతట్టు ప్రాంతాలు, తుపాను ముప్పు ఉన్న ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారని చెప్పారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుచేసి ఏ సమస్య వచ్చినా సత్వరం పరిష్కరించగలిగేలా చూశారని చెప్పారు.

### దానికి వ్యతిరేకంగా మా పోరాటం కొనసాగుతుంది : ప్రియాంకాగాంధీ

బీహార్ లో మాదిరిగానే దేశమంతటా ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో ముందుగా రివిజన్ చేపట్టి మిగతా రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలను ఆ తర్వాత సవరించాలని ఎన్నికల సంఘం భావిస్తోంది.ఈ నేపథ్యంలో వాయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ దగ్గర మీడియా ప్రతినిధులు ఈ విషయాన్ని ప్రస్తావించారు. కోజికోడ్‌కు వచ్చిన ఆమెను స్థానిక మీడియా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై అభిప్రాయం కోరింది. దాంతో తాము స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు వ్యతిరేకమని ప్రియాంకాగాంధీ స్పష్టంచేశారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఎన్నికల సంఘం బీజేపీకి ఓట్లు చోరీచేసి పెడుతోందని ప్రియాంక విమర్శించారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా తాము ఇప్పటికే పార్లమెంటు లోపల, బయట పోరాటం చేశామని చెప్పారు. ఇకముందు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

## పెండింగ్‌లో రిజిస్ట్రేషన్‌లు: మంత్రి నారాయణ

ఇంకా 991 మంది రైతులకు 719 ఎకరాలు మాత్రమే ప్లాట్‌లు కేటాయించాల్సి ఉందని తెలిపారు. రిటర్నబుల్ ప్లాట్‌లలో ఇంకా 2501 మందికి 8441 ప్లాట్‌లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని వివరించారు. వివిధ కారణాలతో రిజిస్ట్రేషన్‌లు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. రైతులతో మాట్లాడి పెండింగ్ రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే నాలుగు నెలల్లో ప్లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్‌లు మొత్తం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలతో 484 మంది రైతులకు 3.15 కోట్ల కౌలు చెల్లింపులు పెండింగ్ ఉందని వివరించారు. రైతులకు అవాస్తవాలు చెప్పి గందరగోళానికి గురి చేయొద్దని కోరారు మంత్రి నారాయణ.

# రైతులకు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

తెలుసుకుని, వారికి దిశానిర్దేశం చేశారు.వరి కోతల సమయం కావడంతో పాటు పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మొంథా తుపాను ప్రభావం అధికంగా ఉండగా, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోవడంతో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారిమళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.తుపాను ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాల కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలన్నారు.నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లకు మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు.రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లో లెవల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలను పూర్తిగా నిషేధించాలని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తుపాను ప్రభావంతో వర్షపు నీరు నిలువ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించే అవకాశం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు.వైద్యారోగ్య శాఖ తగినంత మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం, పశునష్టం చోటుచేసుకోకుండా శాఖలు జాగ్రత్తలు వహించాలన్నారు.రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని ఆదేశించారు.ప్రపంచ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్ నగరాన్ని వేదికగా నిలపడమే తన సంకల్పమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, ఐటీ, ఫార్మా రంగాల మాదిరిగానే సినీ పరిశ్రమకు కూడా ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. సినీ పరిశ్రమ తనకు అండగా నిలిస్తే హాలీవుడ్‌ను సైతం హైదరాబాద్‌కు తీసుకువచ్చే బాధ్యత తాను తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.హాలీవుడ్ చిత్రాల చిత్రీకరణ రామోజీ ఫిల్మ్ సిటీతో పాటు హైదరాబాద్‌లో జరిగేలా చూస్తానని రేవంత్ రెడ్డి అన్నారు. కార్మికుల కష్టాలు తనకు తెలియవనే భావన ఎవరికీ వద్దని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడుస్తున్నా సినిమా అవార్డులు ఇవ్వలేదని, అందుకే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గద్దర్ పేరు మీద అవార్డులను ప్రవేశపెట్టామని ఆయన గుర్తు చేశారు.ఫ్యూచర్ సిటీలో సినిమా పరిశ్రమకు ప్రాధాన్యత కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. సినీ కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాలలను నిర్మించి, ఉచితంగా విద్యను అందిస్తామని ప్రకటించారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్యతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం కూడా అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.సినీ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వం తరఫున రూ. 10 కోట్లు డిపాజిట్ చేస్తామని ఆయన వెల్లడించారు. సినిమా టికెట్ల పెంపు ద్వారా వచ్చే అదనపు ఆదాయంలో 20 శాతం కార్మికులకు ఇవ్వాలని సూచించారు. కార్మికులకు లాభాల్లో 20 శాతం వాటా ఇస్తేనే టిక్కెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతిస్తామని స్పష్టం చేశారు. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు కూడా అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.మొంథా తుపాను ప్రభావంపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను బుధవారం ఆరా తీశారు.వరి కోతల సమయం కావడం, పలుచోట్ల కళ్లాల్లో ధాన్యం ఉన్న నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం స్పష్టం చేశారు. మొంథా తుపాను ప్రభావం ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో అధికంగా ఉండటం, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండటంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారి మళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే

పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వారికి తక్షణ ఆర్థిక సాయం అందించాలని కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రాల్లో ఉన్న ప్రతి వ్యక్తికి రూ.1,000 చొప్పున, ఒక కుటుంబానికి గరిష్ఠంగా రూ.3,000 వరకు నగదు అందించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ విషయంపై విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. పునరావాస కేంద్రాల నుంచి బాధితులు తమ ఇళ్లకు తిరిగి వెళ్లే సమయంలో ఈ నగదును నేరుగా అందించాలని స్పష్టం చేశారు. మూడు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఉన్న కుటుంబాలకు రూ.3,000 సాయం అందుతుంది. ఈ తక్షణ సాయం బాధితుల రోజువారీ అవసరాలకు, అత్యవసర ఖర్చులకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.కోస్తాంధ్రను మొంథా తుపాను అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం ఇప్పటికే ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పిస్తోంది. తాజాగా ప్రకటించిన ఆర్థిక సాయం బాధితులకు కొంత ఊరట కలిగించే అంశం. అయితే ఇది కేవలం తక్షణ సాయం మాత్రమేనని, ఆస్తి నష్టానికి సంబంధించి పూర్తిస్థాయి పరిహారం అందించాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.బాధితులు తమ స్థానిక అధికారుల ద్వారా ఈ సాయం పొందవచ్చని అధికారులు సూచించారు. తుపాను ప్రభావిత ప్రజలు తిరిగి సాధారణ జీవితం గడిపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. బాధితుల పూర్తి వివరాలు, పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు వేగవంతం చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత రెండు రోజులుగా మొంథా తుపాను బీభత్సం సృష్టించింది. నిన్న రాత్రి ఈ తుపాను తీరం దాటినప్పటికి ఏపీలోని అనేక జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి.ఈ తుపాను హెచ్చరికాలు జారీ అయినప్పటి నుంచి ఏపీ సీఎం చంద్రబాబు నుంచి గ్రామిణ స్థాయిలో సర్పంచ్ వరకు కలెక్టర్ నుంచి పంచాయితి కార్యదర్శి వరకు మంత్రులు, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు జాగ్రత్తు పాటించారు. దీంతో ఈ పెను తుపాను నుంచి రాష్ట్రాన్ని పెద్ద నష్టం లేకుండా కపాడ గలిగారు. అయినప్పటికి భారీ ఈదురుగాలు, కుండ పోత వర్షాల కారనంగా లక్షల ఎరాల్లో పంటలు, తోటలకు నష్టం వాటిల్లింది. ప్రస్తుతం అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తూనే ఉన్నాయి.అయినప్పటికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో కలిసి ఏరియల్ సర్వే నిర్వహించేందుకు హెలికాప్టర్ ద్వారా బయలుదేరారు. హెలికాప్టర్ ద్వారా బాపట్ల, పల్నాడు, కృష్ణా, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ విజిట్ కొనసాగుతుంది. చిలకలూరిపేట, పర్చూరు, చీరాల, కోడూరు, నాగాయలంక మీదుగా ఓడలరేవు వరకు సీఎం చంద్రబాబు ఈ ఏరియల్ విజిట్ చేశారు. కోనసీమ జిల్లా, అల్లవరం మండలం ఓడలరేవులో సీఎం ల్యాండ్ అవనున్నారు. అనంతరం ఓడల రేవు నుంచి రోడ్డు మార్గాన ప్రయాణించి వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను అధికారులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించనున్నారు.మొంథా తుపాను కారణంగా నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించేందుకు సీఎం చంద్రబాబు తన పర్యటనను ప్రారంభించారు. తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న ఐదు జిల్లాల్లో ఆయన హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు. బాపట్ల, పల్నాడు, కృష్ణా, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో పర్యటించి, నష్టం తీవ్రతను స్వయంగా అంచనా వేయనున్నారు.ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా చిలకలూరిపేట, పర్చూరు, చీరాల, కోడూరు, నాగాయలంక మీదుగా హెలికాప్టర్‌లో ప్రయాణిస్తూ పరిస్థితులను సమీక్షిస్తారు. అనంతరం కోనసీమ జిల్లా అల్లవరం మండలంలోని ఓడలరేవు వద్ద ఆయన హెలికాప్టర్ ల్యాండ్ అవుతుంది.ఓడలరేవుకు చేరుకున్న తర్వాత ముఖ్యమంత్రి రోడ్డు మార్గంలో ప్రయాణిస్తారు.

# తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తుపాను ముప్పు తగ్గే వరకు ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరారు.తుపాను సహాయ, పునరావాస చర్యల్లో ప్రజలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తోడుగా నిలవాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు.మోంథా తుపాను నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఈనెల 28న (మంగళవారం) అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో వైఎస్సార్‌సీపీ తలపెట్టిన ర్యాలీని నవంబరు 4వ తేదీకి వాయిదా వేశామని ఆయన తెలిపారు. అలాగే, తుపాను నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు, సహాయ, పునరాయివాయిస చర్యల్లో ప్రజలకు అండగా ఉండాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది.బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దర్భంగా లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ , ఆర్‌జేడీ లపై విమర్శనాస్త్రాలను సంధించారు. బీహార్‌లో వంశపారంపర్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని విపక్షాలపై తీవ్ర ఆరోపణలు చేశారు. లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీ యాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలనుకుంటున్నారని, సోనియాగాంధీ రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలనుకుంటున్నారని పేర్కొన్నారు. బీహార్‌లో సీఎం సీటు.. ఢిల్లీలో పీఎం సీట్లు ఖాళీ లేవంటూ సెటైర్లు వేశారు.బిహార్‌ను దేశంలో అగ్ర పథాన నిలిపేందుకు బీజేపీ యువతపై దృష్టి పెడుతోందని అన్నారు. ఈ క్రమంలోనే 25 ఏళ్ల మైథిలీ ఠాకూర్ అనే గాయనికి పార్టీ టికెట్ ఇచ్చామని గుర్తు చేశారు. నీతీష్ కుమార్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అత్యద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. జీవికా దీదీలకు ఆర్థిక సాయం, పెన్షన్ పెంపు వంటివి ఇందులో ఉన్నాయని తెలిపారు. ఫోడర్ స్కామ్, ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్‌లతో ఆర్జేడీ బిహార్‌ను లూటీ చేసిందని కామెంట్ చేశారు. మిథిలా సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడేందుకు దర్భంగాలో రూ.500 కోట్లతో సాంస్కృతిక మ్యూజియాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సంవత్సరాల తరబడి శ్రీరాముడు ఓ గుడారంలో ఉన్నాడని.. నాటి యూపీఏ ప్రభుత్వంలో ఉన్న టీఎంసీ, సమాజ్‌వాదీ, ఆర్జేడీ పార్టీలు ఎవరూ రామ మందిరం నిర్మాణాన్ని పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రామ మందిరాన్ని నిర్మించామని అన్నారు. బిహార్‌కు నీతీష్ కుమార్, చిరాగ్ పాశ్వాన్ నాయకత్వం ఉందని, ప్రధాని ఆశీస్సులు కూడా వారికి ఉన్నాయని, ఈ ఎన్నికల్లో బలంగా నిలుస్తామని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.బీహార్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో ప్రస్తుతం ఏ సీటు ఖాళీగా లేదని ఆయన స్పష్టం చేశారు. నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఉంటారని తేల్చి చెప్పారు.బీహార్‌లోని దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు వారసత్వ రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. లాలూ ప్రసాద్ యాదవ్ తన తనయుడిని ముఖ్యమంత్రిగా చేయాలని చూస్తే, సోనియా గాంధీ తన కొడుకును ప్రధానమంత్రిని చేయాలనుకుంటున్నారని ఎద్దేవా చేశారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ ప్రకటించింది. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించలేదు. దీంతో విపక్షాలు ఈ అంశాన్ని లేవనెత్తాయి. ఈ నేపథ్యంలో నితీశ్ కుమార్ నాయకత్వంలోనే బీహార్ ఎన్నికలకు వెళతామని ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తాజాగా, నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని అమిత్ షా తేల్చి చెప్పారు.ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ అక్రమార్కులకు రక్షకులుగా ఉంటున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. ఓటర్ల జాబితాలో అక్రమంగా చేరినవాళ్లను తొలగించవద్దని వారు డిమాండ్ చేస్తున్నారని మండిపడ్డారు.బెగుసరాయ్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించారు.

# బీసీ హాస్టల్ విద్యార్థుల రక్షణకు చర్యలు

మొంథా తుఫాన్ నుంచి బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లో చదువుకునే విద్యార్థుల రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు.తుఫాన్ తీవ్రంగా ఉండే ప్రాంతాల్లోని విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు స్పష్టంచేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఎంజేపీ స్కూల్ కార్యదర్శి మాధవీలతతో మంత్రి సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశంలో మంత్రి మాట్లాడుతూ వార్డెన్లు, ఏబీసీడబ్ల్యూవోలు, ప్రిన్సిపాళ్లు 24 గంటలూ హాస్టళ్లలో ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న హాస్టళ్ల విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే అందివ్వాలని స్పష్టం చేశారు. తుఫాన్ నేపథ్యంలో విద్యుత్ కోతలు ఉండే అవకాశముందని, ఇన్వర్టర్లను పొదుపుగా వాడుకోవాలని తెలిపారు. టార్చిలైట్లు, క్యాండిల్స్, అగ్గి పెట్టెలను పెద్ద మొత్తంలో ముందు జాగ్రత్తగా సమకూర్చుకోవాలన్నారు.విద్యార్థుల్లో అనారోగ్య లక్షణాలు కనిపిస్తే తక్షణమే సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులతో చికిత్స చేయించాలన్నారు. హాస్టళ్లతో పాటు పరిసరాల్లో పారిశుద్ధ్యాన్ని నిర్వహించాలని సూచించారు. దోమలు చొరబకుండా హాస్టళ్ల గదుల కిటికీల వద్ద మెష్ లు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. హాస్టళ్ల విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలని, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలువురు బీసీ సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు. సమావేశాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . తాజాగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే ఏమైనా జరగొచ్చని.. మూడేళ్ళ వరకు ఎదురుచూడాల్సిన అవసరం ఉండదని తెలిపారు. కాంగ్రెస్ పైసలు ఇస్తే తీసుకోవాలని.. కానీ ఓటు మాత్రం బీఆర్ఎస్‌కు వేయాలని కోరారు. కత్తి వాళ్లకు ఇచ్చి.. యుద్ధం తమను చేయమంటే ఎలా అని ప్రశ్నించారు. కత్తి తమకు ఇవ్వాలని... కాంగ్రెస్‌తో యుద్ధం చేసే బాధ్యత తమది అని స్పష్టం చేశారు.

# రాజకీయాల్లో ప్రస్తుతం ఏ సీటు ఖాళీగా లేదు

ఏ సీటు ఖాళీగా లేదని ఆయన స్పష్టం చేశారు. నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఉంటారని తేల్చి చెప్పారు.బీహార్‌లోని దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు వారసత్వ రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. లాలూ ప్రసాద్ యాదవ్ తన తనయుడిని ముఖ్యమంత్రిగా చేయాలని చూస్తే, సోనియా గాంధీ తన కొడుకును ప్రధానమంత్రిని చేయాలనుకుంటున్నారని ఎద్దేవా చేశారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ ప్రకటించింది. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించలేదు. దీంతో విపక్షాలు ఈ అంశాన్ని లేవనెత్తాయి. ఈ నేపథ్యంలో నితీశ్ కుమార్ నాయకత్వంలోనే బీహార్ ఎన్నికలకు వెళతామని ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తాజాగా, నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని అమిత్ షా తేల్చి చెప్పారు.ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ అక్రమార్కులకు రక్షకులుగా ఉంటున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. ఓటర్ల జాబితాలో అక్రమంగా చేరినవాళ్లను తొలగించవద్దని వారు డిమాండ్ చేస్తున్నారని మండిపడ్డారు.బెగుసరాయ్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్ షా ప్రసంగించారు. దేశంలో అక్రమంగా చొరబడి ఓటర్ల జాబితాల్లో పేర్లు నమోదు చేసుకున్నవారిని తొలగించాలా.. వద్దా..? అని ఓటర్లను ఉద్దేశించి షా ప్రశ్నించారు. యావత్ బీహార్‌ను ఇస్లామిక్ రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ఇక్కడ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా పురుడుపోసుకుందని షా ఆరోపించారు.కానీ ప్రధాని నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా 100 ప్రదేశాల్లో సోదాలు చేయించి పీఎఫ్ఐ సభ్యులను అరెస్ట్ చేయించారని, అందరినీ జైల్లో పెట్టించారని అమిత్ షా తెలిపారు. మీరంతా ఆ పీఎఫ్ఐ సభ్యులను వదిలిపెట్టాలని కోరుకుంటున్నారా..? అని ఓటర్లను ప్రశ్నించారు. పీఎఫ్ఐ అనేది జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థ అని, అందుకే ప్రధాని మోదీ ఆ సంస్థపై నిషేధం విధించారని తెలిపారు.కానీ ఇప్పుడు లాలూ ప్రసాద్ యాదవ్ పీఎఫ్ఐ సభ్యులను పగటి కలల్లో విహరింప జేస్తున్నారని, తాము అధికారంలోకి రాగానే మిమ్మల్ని జైళ్ల నుంచి విడుదల చేస్తామని వారికి హామీ ఇచ్చారని అమిత్ షా ఆరోపించారు. కానీ ప్రధాని మోదీ మాత్రం భారత భూభాగంపైన ఉగ్రవాదాన్ని, నక్సలిజాన్ని తుడిచిపెట్టే పనిలో ఉన్నారని చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 31 కల్లా దేశంలో నక్సలిజం అంతం కాబోతోందని అన్నారు.సాగుతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఖమ్మం జిల్లా మధి రలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. అనంతరం భట్టి మీడియాతో మాట్లాడుతూ.. గ్రామీణ యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు పట్టణాలకు వెళ్లకుండా నియోజకవర్గ కేంద్రాల్లోనే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సెంటర్లలో మెటీరియల్‌తోపాటు డిజిటల్ లైబ్రరీ అందుబాటులో ఉంటుందన్నారు. రాష్ట్రం, దేశంలో నిష్ణాతులైన అధ్యాపకులతో ఆన్‌లైన్ బోధన ఉంటుందని చెప్పారు. తొలి విడతగా ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో వీటిని ప్రారంభించేలా ప్రతిపాదనలు సిద్ధమైనట్లు తెలిపారు.

## వర్షాలకు వాగులు పొంగి పొర్లుతున్నాయి ప్రజలు అప్రమత్తంగా ఉండండి



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలంలో పొంగిపొర్లుతున్న వాగులు వంకలు , ఏన్కూర్ మండలం మరియు కొణిజర్ల మండలం పల్లిపాడు రోడ్డు అంజనాపురం వద్ద తాగు ఉదృతంగా ప్రవహిస్తున్న ఒకవైపు నుండి ఐసర్ వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్య కారణంగా చుట్టుపక్కల ఉన్న ప్రజలు తెలియజేస్తున్న సమయంలో వ్యాన్ వాగులో గల్లంతు డ్రైవర్ గల్లంతు , వైరా లో రోడ్ల అద్వానీ స్థితిలో ఉన్నాయి, కారేపల్లి మండలంలో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి,తుఫాను కారణంగా ప్రజలు అప్రమంతంగా ఉండాలని పొంగుతున్న వాగుల వైపు ప్రజలు వెళ్లొద్దని విస్తరంగా వర్షాలు కురవడంతో వాగులు పొంగిపొర్లే అవకాశం ఉందని వాగుల వైపు కు చేపల వేటకు వెళ్ళద్దని, వర్షాలు తగ్గేవరకు బయటకు రాకూడదని ప్రజలను అలాగే పొంగేపోర్లే వాగుల దగ్గర ప్రమాద హెచ్చరిక బారికేడ్లులను ఏర్పాటు చేయాలని ప్రజలు అధికారుకు సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రతినిధిబీ అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం కేంద్రంలో పెద్దమ్మ ఫంక్షన్ హాల్ లో నా%శీ%దే బాత్ సుజాత- రాజుల కుమార్తె నందిని వినోద్ కుమార్ ల వివాహం వైభావంగా జరిగింది. ఈ వివాహ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ దోమకొండ మాజీ జెడ్పిటీసీ తీగల తిరుమల్ గౌడ్ లు హాజరయ్యారు.నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలో దోమకొండ కాంగ్రెస్ మండల మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో పాఠశాలలకు సెలవులు ప్రకటించిన జిల్లా కలెక్టర్

నిబంధనలను పాటించని ప్రైవేటు విద్యాసంస్థలు....



**ఆలేరు అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** ప్రస్తుతం కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల వలన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు చెప్పారు. ఈ సెలవును నవంబర్ నెలలో రానున్న రెండో శనివారం ను పని దినంగా ప్రకటించారు. కానీ జిల్లా వ్యాప్తంగా అనేక ప్రైవేటు విద్యాసంస్థలు జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేకాతర్ చేస్తూ పాఠశాలలను యధావిధిగా నడిపారు. కలెక్టర్ ఆదేశాలను ఉల్లంఘించిన విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు....

## లోతుకుంటలో మోడల్ స్కూల్ లో హెల్త్ క్యాంప్ నిర్వహణ



డాక్టర్ వేణు మాధవి ఆధ్వర్యంలో....

**వలిగొండ అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో లోతుకుంట గ్రామంలో బుధవారం రోజున మోడల్ స్కూల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బాలికల ఆరోగ్యం గురించి. పి హెచ్ సి వేములకొండ. డాక్టర్ వేణు మాధవి. ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. స్కూల్లో ఉన్నటువంటి బాలికలకు వారికి ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకొని హెల్త్ చెకప్ చేసి వారికి ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వారికి తగిన మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీజ్ను, ఎం.ఎల్.హెచ్.పి అనూష, ఎం.ఎల్.హెచ్.పి ఆరూర్ పి. హెచ్.ఎన్.ఎస్ అనురాధ, ఏ.ఎన్.ఎం శోభారాణి, సంధ్యారాణి, ఆశా వర్కర్లు బి అలివేల, ఏ అరుణ, తదితరులు పాల్గొన్నారు..

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఏఐటియుసి టీ జీ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షుడు రవిచంద్ర..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్, వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రవిచంద్ర ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి కి వినతి పత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, సర్వే స్టేషన్, ఎలక్ట్రిషన్, కంప్యూటర్ ఆపరేటర్ గా సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని, ఫణి భద్రత, పిఎఫ్, ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. కార్మికుల మున్సిపల్ లో పనిచేస్తున్న అన్ని రంగాల్లో కార్మికులకు సంవత్సరం సెలవులు, పండగ దినాల సెలవులు, మహిళా కార్మికులకు స్వయంపాలన నిర్దిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కార్మిక జిల్లా అధ్యక్షుడు ఎం లక్ష్మణ్, కామారెడ్డి మున్సిపల్ అధ్యక్షులు నర్సింగరావు, సుదర్శన్, ఆర్ లక్ష్మణ్, జి రాజు, సుదర్శన్, ప్రకాష్, రాజు, రాజేందర్ ,బాబు, ప్రేమలత, వరుణ్, అంబికా, మేఘ, సాయి, వహేబ్, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన : మాజీ సర్పంచ్ కోడి గిరి బాబు..!!



**చండూరు మున్సిపాలిటీ. అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు చండూరు మున్సిపాలిటీ చెందిన కారింగు విజయ్ సోదరుని వివాహ వేడుకల్లో పాల్గొన్న చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరి బాబు,మాజీ వార్డ్ నెంబర్ ఐతరాజు మల్లేష్ గారు, బెల్లంకొండ శేఖర్, ఖలీల్, కారింగు రవి, అనిల్, రమేష్ తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు..

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....

ప్రభుత్వ విప్ బీర్ల సూచన...



**ఆలేరు అక్టోబర్ 29. (అఖండభూమి న్యూస్):** బుధవారం నుండి కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రజలకు సూచించారు. విద్యుత్ స్తంభాలు, తీగలు, ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండాలని కోరారు. పెద్ద పెద్ద మ్యానువల్ హోల్స్, మురుగు కాలువలను చూసుకొని ప్రయాణించాలని అన్నారు. ఉదృతంగా ప్రవహించే చెరువులు, వాగుల సమీపంలోకి వెళ్ళొద్దని చెప్పారు. వ్యవసాయ, ఇతర పరిసర ప్రాంతాలలో విష సర్పాలతో జాగ్రత్తగా ఉండాలని రైతులకు సూచించారు. పాత గోడలు, నివాసాలు కూలిపోయే స్థితిలో ఉంటే ముందస్తుగా జాగ్రత్త పడాలని హెచ్చరించారు. అత్యవసర పని ఉంటే తప్ప బయటకు రావద్దని కోరారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత తిరిగి యధావిధిగా తమ పనులు చేసుకోవాలని సూచించారు....

# ప్రభుత్వాలకు ఆదాయాలు తప్ప, ప్రజల యోగక్షేమాలు అవసరం లేదా



**అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** పాలక ప్రభుత్వాలు తమ ఆదాయం పెంచేందుకు ప్రధాన వనరుగా చూస్తున్న మద్యం విక్రయ కేంద్రాలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ, పేద, మధ్యతరగతి కుటుంబాలలో పడుతున్న బాధలు, కష్టాలు, నష్టాలకు కారణం అవుతున్నాయి అని పలువురు సామాజికవేత్తలు ఆరోపిస్తున్నారు. దేశవ్యాప్తంగా, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ ఎలాంటి అమానుష సంఘటనలు చోటుచేసుకున్న వాటి మూలాలు మద్యం మహమ్మారి స్వైర విహారంలో ఉంటున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. తాగిన మత్తులో ఒళ్ళు, పేయ్యి తెలియకుండా ప్రవర్తిస్తున్న వారి ఎన్నో కుటుంబాలను కష్టాల కష్టాలలోకి మద్యం మహమ్మారి నెట్టివేస్తున్నది. ఫిబ్రవరి లో తెలంగాణ రాష్ట్రంలోని చౌటుప్పల్ మండలంలో పికల్ దాకా మందు సేవించిన ఒకతను తన 14 ఏళ్ల కొడుకును పిడుగులు గుద్ది చంపిన విషయాన్ని ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవాలి. అదే మైకంలో జోగ్ ఆడుతూ కిందటి నెలలో నేరేడుమెట్లో అమ్మానాన్నలను హతమార్చిన ప్రబుద్ధుడిని సైతం మనం మర్చిపోకూడదు. తాగడానికి డబ్బులు ఇవ్వలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ జిల్లాలో అమ్మమ్మను చంపేశాడు ఒక మనవడు. మద్యం మానేయమని చెప్పినందుకు కొద్ది రోజుల క్రితం తూర్పుగోదావరి జిల్లాలో బీరు సీసాలతో కన్నతండ్రి మెడపై పొడిచాడు మరొక పుత్రరత్నం. ఇలాంటి కర్కోటకులకు తోడు, పూటుగా తాగి మహిళలపై ఆకృత్యాలకు, అత్యాచారాలకు పాల్పడుతున్న నరరూప రాక్షసులు అనేకమంది ఉన్నారు. ఒక అడుగు తీసి అడుగు వేయలేనంతగా మందు పట్టించిన తర్వాత వాహనాల తో రోడ్లపై ఎక్కుతూ దారుణ దుర్ఘటనలకు, ఎన్నిటికో కారణాలు అవుతున్నవారు సైతం మన ముందు నిత్యం సంచరిస్తున్నారు. ఇంత సామాజిక విధ్వంసం జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు మధ్యాన్ని ప్రధాన ఆదాయ వనరులుగా భావిస్తూ, ఆ నెత్తుటి కూటికి లొట్టలేస్తుండడమే ప్రధాన కారణం. ఈ విధానం సంక్షేమ రాజ్య భావనకు పూర్తిగా విరుద్ధం. పసిపిల్లలతో సహా అనేకమంది నిలువునా సజీవ దహనమైన కర్నూలు బస్సు ప్రమాదానికి ప్రధాన కారణం ఏమిటో పాలకవర్గాలు ప్రకటించాలి. అర్ధరాత్రి వేళ మద్యం మత్తులో తాగుతూ, తూగుతూ బండి నడిపిన ఒక కుర్రాడు జాతీయ రహదారిపై గల డివైడర్ను ఢీ కొట్టి చనిపోయాడు. అలా నడిరోడ్డుపై పడిపోయిన ద్విచక్ర వాహనం చివరికి ఎంతోమంది జీవిత స్వప్నాలను కాల్చి బూడిద చేసిన విషయాన్ని ప్రభుత్వాలు పరిగణలోకి తీసుకోవాలి. రెండేళ్ల క్రితం మహారాష్ట్రలోని బుల్డానాలో ఇలాగే ఓ బస్సు దగ్ధమై పాతికమంది ప్రయాణికులు మరణించిన విషయం ఎప్పటికీ మర్చిపోలేము. ఆ బస్సు డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. అలాంటివే అసేతు హిమాచలం ఎన్నో నరమేధాలు, వాటన్నింటికి పాలక ప్రభుత్వాలు ప్రాథమిక బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మత్తు పదార్థాల వాడకాన్ని పూర్తిగా నిరుత్సాహపరుస్తూ, ఆరోగ్య భారతాన్ని నిర్మించడం ప్రభుత్వ కర్తవ్యం అన్న రాజ్యాంగ నిర్దేశ ప్రాథమిక సూత్రాన్ని ప్రభుత్వాలు విస్మరించడం సమంజసం కాదు. రోడ్ల పక్కనే మద్యం విక్రయ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వడం, ఊరు రా బెల్ట్ షాపులకు అనుమతులను ఇస్తూ, గ్రామాలలోని జనాలను తాగుబోతులను చేసి, పచ్చని కుటుంబాలు ఆగమైపోతున్న ప్రభుత్వాలకు కనీస పట్టింపు లేకుండా వ్యవహరించడం వలన అనేక కుటుంబాలు ఆర్థికంగా చిన్నభిన్నం అవుతూ, సమాజ అభివృద్ధికి ఆటంకంగా ఉన్నారు. నేడు యువత, పెద్ద తేడా లేకుండా గుట్కాలు, తంబాకు మొదలైన వాటికి అలవాటు పడి తమ విలువైన జీవితాలను ఆగం చేసుకోవడమే కాకుండా మద్యానికి బానిసై పల్లెలో పచ్చని బ్రతుకులు చిత్రమైపోతున్నాయి. వీటన్నిటికీ ప్రధాన కారణం ప్రభుత్వాలు కాదా అని ప్రజలు ఆలోచించాలి. గడచిన 20 సంవత్సరాలలో మన దేశంలో తలసరి మధ్య వినియోగం రెండు రెట్లు పెరిగింది. 2019లో లక్షల కోట్ల రూపాయలుగా ఉన్న ఆల్కహాల్ మార్కెట్ విలువ క్రితం సంవత్సరానికి 3.25 లక్షల కోట్లకు చేరింది. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ నివేదిక ప్రకారం మద్యం కోసం డబ్బు ఎక్కువగా ఖర్చు పెడుతున్న రాష్ట్రాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు మొదటి రెండు స్థానాలలో ఉన్నాయని ప్రకటించింది. 2021లో దేశీయంగా ప్రభుత్వాలు అన్ని కలిసి మద్యం ద్వారా రెండు పాయింట్ నాలుగు కోట్ల రాబడిని కళ్ల చూశాయి. కానీ తాగుడుతో ఒళ్ళు గుల్లై ఉత్పాదక పడిపోవడం తాగుబోతుల కారణంగా జరుగుతున్న ప్రమాదాల వంటి వాటితో దేశం ఏడాదికి 4.5 లక్షల కోట్లను కోల్పోతుందని అంచనా. గ్రామీణ పేద కుటుంబాల ఆదాయంలో 15% శాతాన్ని మద్యం రక్కసి మింగేస్తుంది. సంక్షేమ పథకాల పేరిట ఒక చేత్తో ధన వితరణ చేస్తూ, మరో చేతితో మందు పోసి జనం జేబులను ఖాళీ చేయడం ప్రభుత్వాలకు నిత్యం అలవాటుగా మారిపోయింది. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ఆశయమైతే మద్యపాన నిర్మూలనకు కట్టుబడి, చిత్తశుద్ధితో అమలు చేయాలి. మత్తు అర్ధాల విషాఫలయంలో నుండి జన భారతాన్ని తప్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగాలని ప్రజలు కోరుకుంటున్నారు....

## జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాం... బిజెపి సీనియర్ నాయకురాలు కొత్తపల్లి పద్మ





**హైదరాబాద్ అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** జూబ్లీహిల్స్ ఎన్నికలలో భాగంగా బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని బిజెపి సీనియర్ నాయకురాలు కొత్తపల్లి పద్మ తెలిపారు. జూబ్లీహిల్స్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో ప్రచారం నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి అత్యధిక మెజారిటీతో గెలుపొందుతాడని భీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీకి ఒక ఎజెండా ఉన్నదని దానికంటే ఒదానికంటే ఒకే సిద్ధాంతంతో పార్టీని బలోపేతం చేస్తూ దేశ అభివృద్ధి కోసం బిజెపి సీనియర్ నేతలు కార్యకర్తలు అభిమానులు కృషి చేస్తున్నారని సీనియర్ నాయకురాలు కొత్తపల్లి పద్మ పేర్కొన్నారు, ప్రస్తుత టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజల పైన పెను భారం మోపి అధిక ధరలు, నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు ఇండ్లు ఇవ్వడం లేదని, భారత ప్రధానమంత్రి మోడీజీ అర్హులైన పేదల కోసం యువజన పథకాలను ప్రవేశపెట్టాడని తెలిపారు, ఆనాటి నుండి నేటి వరకు ఒకే ఎజెండా ఒకే పనితీరుతో భారతీయ జనతా పార్టీ ముందుకు సాగుతుందని దీనికోసం ప్రత్యేకమైన శ్రద్ధతో అభ్యర్థుల గెలుపు కోసం శాశక్తుల కృషి చేస్తున్నామన్నారు, ఎండ. వానను సైతం లెక్కచేయకుండా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ ప్రచారంలో డివిషిన్ మాజీ -అధ్యక్షులు ఆంజనేయులు,సీనియర్ లీడర్ మేరీ సోనమన్, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.భారీ సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు

## నేటి నుండి జనగాం లో శాతవాహన ఎక్స్ప్రెస్ నిలిపేందుకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఆమోదం

ఎంపీ చామల వెల్లడి....



**జనగాం అక్టోబర్ 29. (అఖండభూమి న్యూస్):** సికింద్రాబాద్, విజయవాడ ల మధ్యన నడిచే శాతవాహన ఎక్స్ప్రెస్ రైలును జనగామ రైల్వే స్టేషన్ లో నిలిపేందుకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ అంగీకరించినట్లు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఈ సదుపాయం అక్టోబర్ 30 నుండి రైల్వే ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. జనగామ జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం అని అన్నారు. ఇక్కడి ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు నిత్యం హైదరాబాద్, విజయవాడ లాంటి పెద్ద పెద్ద పట్టణాలకు నిత్యం ప్రయాణిస్తుంటారని చెప్పారు. శాతవాహన ఎక్స్ప్రెస్ రైలును జనగామ రైల్వే స్టేషన్ లో నిలపడం వలన వారికి ప్రయాణ సౌకర్యం మరింత అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొని రైలు నిలిపేందుకు అంగీకరించిన జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవకు కృతజ్ఞతలు తెలిపారు.....

## పాల్వంచ సొసైటీ ద్వారా 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

– సొసైటీ అధ్యక్షులు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా మండలం పరిధిలో 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి,ప్రభుత్వ మద్దతు ధరకు రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయనున్నామని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ సహకార సంఘం కార్యాలయంలో బుధవారం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు,వ్యవసాయ శాఖ అధికారుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మండల పరిధిలోని రెడ్డిగూడెం(ప్రభాత్ నగర్),కారేగట్టు,సోముల గూడెం, నాగారం,మున్సిపాలిటీ పరిధిలోని పేటచెరువు ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని అన్నారు.ఈ సంవత్సరం వరి ధాన్యం సాధారణ రకం 2,369రూ/-ఏ గ్రేడ్ రకం 2,389రూ/-ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించింది అన్నారు.సన్నరకం దాన్యానికి క్వింటాలకు 500రూ/- బోనస్ ఇవ్వనున్నామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. పాల్వంచ సొసైటీలో కార్యదర్శిగా(సీఈవో) గా పనిచేస్తున్న జి లక్ష్మీనారాయణ (శ్రీను)బూర్గంపాడు సొసైటీ కి బదిలీ అయ్యారు.పాల్వంచ నూతన కార్యదర్శిగా బత్తిన వెంకటప్రసాద్ బుధవారం బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కొత్వాలతో పాటు పాలకవర్గం సభ్యులు సిబ్బంది లక్ష్మీనారాయణను శాలువా బోకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్,డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు,చౌగాని పాపారావు,సామా జనార్ధన రెడ్డి, జరభన సీతారాం బాబు,భూక్య కిషన్,ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, కార్యదర్శులు బివి ప్రసాద్,జి లక్ష్మీనారాయణ,ఏ ఈ ఓ అణురిక, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి..!!





**గుర్రంపోడు మండలం అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** దేవరకొండ డివిజన్ పరిధిలోనీ గుర్రంపోడు, మల్లేపల్లి, దేవరకొండ మండలాల్లోని వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారు,జేసీ శ్రీనివాస్,%=ఞా% రమణారెడ్డి రైతులకు ఇబ్బంది కాకుండా చూడాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ గుర్రంపోడు మండలం చామలోని బావి గ్రామంలో వరి ధాన్యం సెంటర్ వద్ద వరద నీరు పరిశీలించిన జిల్లా కలెక్టర్ సెంటర్ ఆవరణలోకి వరద నీరు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని, భారీ వర్షం కారణంగా వరద ప్రవాహం ఎక్కువైతే కుప్పలు కొట్టుకపోతాయని తగు సూచనలు ఇబ్బంది కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన కలెక్టర్..

## హార్దిక శుభాకాంక్షలు తెలిపిన : భీమనపల్లి రమేష్..!!







**గట్టుప్పల్ మండలం అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** సిపిఐ నల్గొండ జిల్లా సమితి,చండీగర్లో జరిగిన జాతీయ మహాసభలో జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన కామ్రేడ్ పల్లె వెంకట్ రెడ్డి గారు మొదటిసారిగా నల్గొండ జిల్లా కౌన్సిల్ వచ్చిన సందర్భంగా సిపిఐ నల్గొండ జిల్లా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి,వేదిక పైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె నర్సింహారెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి,మండల శాసనసభ సభ్యులు ,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ను మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువతో సన్మానించడం జరిగింది వారికి స్వాగతం గట్టుపల్లి మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది..

## తుఫాన్ ప్రభావంతో మగ్గం గుంతలోకి వర్షపు నీరు..!!





**చండూర్ అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ లోని రాజీవ్ కాలనీలో చేనేత కార్మికుల మగ్గం గుంతలోకి వరద నీరు చేరడంతో కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే పనులు అంతంతో మాత్రమే ఉన్నాయంటే ఈ తుఫాన్ ప్రభావంతో తాము ఇంకా నష్టపోయామని బాధిత చేనేత కార్మికుడు వల్ల కీర్తి ప్రభాకర్ తెలిపారు..

## భారీ తుఫాన్ ప్రభావంతో మట్టి గోడలు కూలిపోయాయి..!!



**చండూరు అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో భారీగా తుఫాన్ ప్రభావంతో భారీగా వాన కురుస్తుండగా గుండ్రపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైనటువంటి కురుపాటి పుష్యమ్మ-సత్తయ్య వీరికి పురి గుడిసె మట్టి గోడలు,వారికి ఉన్న మట్టి గోడలు భారీ తుఫాన్ ప్రభావంతో కూలిపోయాయి, వారు ప్రభుత్వాన్ని భారీగా కురుస్తున్న వర్షాలకు తక్షణమే ప్రభుత్వం ఆదుకొని వారికి సాయం చేయాలని వారు ఇద్దరే జీవనాధారంగా కూలీనాలితో జీవనం కొనసాగిస్తున్నారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అసలే పనులు అంతంతో మాత్రమే ఉన్నాయంటే ఈ తుఫాన్ ప్రభావంతో తాము ఇంకా నష్టపోయామని బాధిత నిరుపేద కుటుంబం అయినటువంటి కురుపాటి పుష్పమ్మ-సత్తయ్య తెలిపారు..

## మెరుగైన వైద్యం కోసం జంగంపల్లి వాసికి ఎల్ఓసిలు ఇప్పించిన షబ్బీర్ అలీ ...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** భిక్కనూర్ మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన కొమ్ము భాస్కర్ అనారోగ్యంతో బాధపడుతుంటే నిమ్స్ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం 2,00,000 రూపాయల ఎల్ఓసి, మాచారెడ్డి మండలం బంజేపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ మంగ్య అనారోగ్యంతో బాధపడుతుంటే నిమ్స్ వైద్యులతో మాట్లాడి 2,50,000/- రూపాయల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ బుధవారం అందజేశారు. కామారెడ్డి నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాల చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా ఉండాలని ఉద్దేశంతోనే వారికి ఎల్ఓసిలు అందించినట్లు తెలిపారు.

# ఇరుముడి అంటే ఏమిటి.. ?

దాని అంతరార్థము ఏమిటి..?



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** ఇరుముడి అంటే రెండుముడు లనియు, ముడుపులని అర్థం. ఇరుముడిలోని మొదటి భాగములో నేతితో నింపిన కొబ్బరికాయ, పసుపు,అగరువత్తులు, సాంబ్రాణి, వత్తులు, తమలపాకులు,పోకవక్కలు, నీమ్మపం డు,బియ్యం,పెసరపప్పు ,అటకులు, మరమరాలు, పై పెంకు నూరిన కొబ్బరికాయలు మూ డు పెడతారు.రెండవ భాగము లో ప్రయాణానికి కావలసిన బియ్యం, ఉప్పు, మిరపకాయ లు, పప్పు, నూనె వగైరాలు జాకెట్ ముక్కలు పెడతారు. భక్తి,శ్రద్ధ" అనే రెండు భాగము లు కలిగిన ఇరుముడిలో భక్తి అనే భాగమునందు ముద్ర కొబ్బరికాయ కలిగిన ముద్ర సంచిని ఉంచి, శ్రద్ధ అనే రెం డవ భాగంలో తాత్కాలికంగా ఉపయోగించే ద్రవములను పెడతారు.భక్తి, శ్రద్ధలు ఎక్కడైతే ఉంటాయో అక్కడే ఓం కారం ఉంటుందన్న నిజానికి నిదర్శనంగా ఇరుముడిని ఓం కారమనే త్రాటితో బిగించి కడ తారు.ముద్ర సంచిలోగురుస్వామి మూడుసార్లు బియ్య ము వేయటంవలన యాత్రా సమయములో మూడు విధ ములైన విఘ్నములు అనగా, మెరుపులు, వర్షము, వడగం డ్లు వంటివి ఆధిభౌతిక విఘ్న ము భూకంపములు, అగ్నిప్ర మాదములు, వరదలు వంటి వి ఆధ్యాత్మిక విఘ్నము జడ త్వము, భక్తిశ్రద్ధలు సన్నగిల్లు ట, కామక్రోధాది అరిషడ్వర్గ ములు చుట్టుముట్టుటలను అతిక్రమించవచ్చునని భక్తుల నమ్మకము.ఇంటి ముందు కొబ్బరికాయ కొట్టి, ఇరుముడి కట్టించుకున్న తరువాత మళ్ళీ ఇంటికి వెళ్ళకూడదని అంటా రు. ఎందుకు ?పరదేశ యాత్ర వెళ్తున్న తన ఇంటిని, ఇంటి లోని వారిని సురక్షితముగ తాను తిరిగి వచ్చేంతవరకు కాపాడమని గ్రామ పొలిమేర దేవతకు ప్రార్ధించుకునే చర్య యే ఇది.యాత్రకు బయలు దేరేవారు గుమ్మం వద్ద కొబ్బ రికాయ కొట్టి ప్రార్ధించుకోగానే తన పరివార గణములో ఒక గణమును మన ఇంటి ముంగిట మనము తిరిగి వచ్చు వరకు కాపల కాయుటకు కేటాయించును.మనము శబరియాత్ర నుండి తిరిగి వచ్చిన తరువాత గుమ్మములో ఉన్నదేవతకు తిరిగి నమస్కరించి కొబ్బరికాయ కొట్టి ఇంటిలోపలికి వెళ్ళవలెను.కొబ్బరికాయలోనే నెయ్యి ఎందుకుపోయాలి? కొబ్బరికాయ పైన ఉండే మూ డు కన్నులు శివుని నేత్రాలుగా, కొబ్బరికాయ చుట్టూ ఉండే నిలువు చారలు విష్ణు నామా లుగా కలిగి ఉండి, శివకేశవుల అంశతో పుట్టిన అయ్యప్పను కొబ్బరికాయలోని కొబ్బరిగా భావిస్తారు. కొబ్బరికాయలో నెయ్యి పోయడమంటే సాక్షాత్ అయ్యప్పను అభిషేకించటం అనిభక్తులువిశ్వసిస్తారుఎరుమేలి అనగా అర్థమేమిటి ? ఎరుమేలిలో పేటతుళ్ళై ఎందు కు ఆడతారు?ఎరుమా అనగా పశువు, కొల్లి అనగా చంపటం. ఎరుమేలి వచ్చిన ప్రతి అయ్య ప్పభక్తుడుతనలోనిపశు రూపం లో ఉన్న అజ్ఞానం, అహంకార ము ను వదిలి పెట్టాలనిఅర్థము మనిషిలోని యవ్వనం, భోగం, భాగ్యం, అందం, ఇవేవి శాశ్వ తం కావని, అయ్యప్ప శరణ మే ముక్తికి మార్గమని, నాకు భవబంధాలు, భోగభాగ్యాల కన్నా నీ నామమే గొప్పదని భగవంతునిలో ఐక్యం కావా లని తనను తాను మరచి పో యి "స్వామి దింతక తోంతోం, అయ్యప్ప దింతక తోంతోం" అంటూ భక్తితో పరవశిం చిపో యి చేసే నృత్యమే ఈ పేటతు ళ్లి.అభిషేకం చేసిన తరువాత నేతికొబ్బరికాయనుహోమగుం డంలో ఎందుకు వేస్తారు?శరీర మనే కొబ్బరికాయలో తన ప్రా ణాన్ని నెయ్యిగా పోసి స్వామి వారికి అర్పణ చేయడమే అభి షేకం యొక్క అంతరార్థం. అభి షే కించిన తరువాత శరీ రాన్ని అగ్నికి ఆహుతిచేయడం అన్న మాట.భగవదనుగ్రహం కలిగిం చే మూడు నియమములు ఏ మిటి ? ఆహార నియ మము, దీక్ష సమయంలో తిన వలసి న, తినకూడని ఆహార ముల గూర్చితెలుపును.ఆచార ని యమము,దీక్ష సమయం లో చేయవలసిన,చేయకూడని పనులగూరిచితెలుపును. విహారనియమముదీక్షసమయంలో చేసేనదీస్నానములు,దేవాలయ ముల సందర్శన, సత్పురు షులబోధనలను వినడం,సజ్జ న సాంగత్యం మొదలగు వాటిని తెలుపును.ఈమూడునియములను పాటించి నవారికి దైవాను గ్రహం కలుగునని భక్తులనమ్మకం.దీక్షలో ఓక్కో సంవత్సరమున స్వాములను ఒక్కోపేరుతో పిలుస్తారు,అవి ఏమిటి? శరం కన్నెస్వామి, కత్తిస్వామి, గంటస్వామి ,గదస్వామి, పెరుస్వామి జ్యోతి స్వామి రవిస్వామి, చంద్రస్వామి, వేలాయుధం స్వామి, విష్ణుస్వామి,శంఖస్వామి,నాగస్వామి, మురళిస్వామి పద్మస్వామి ,త్రిశూలం స్వామి, కొండస్వామి, ఓంస్వామి, గురుస్వామి%-%శబరిమల ధ్వజస్తంభము యొక్క విశిష్టత ఏమిటి ఆధ్వజ స్తంభముపై గుర్రపు బొమ్మ యుండుటకు కారణమేమిటి ? శబరిమ ల ధ్వజస్తంభముపై గుర్రపు బొ మ్మ కు ఒక పరమార్థ తత్వము గలదు. స్వామివారు తురగ వాహన ప్రియుడు. దీనిని వాజి వా హనము అని కూడ అంటా రు. శ్రీ అయ్యప్పస్వామి వారు రా త్రి పూటల ఈ హయము నెక్కి పరిసర ప్రాంతమంతయు తిరిగి దుష్టగ్రహములు ఆయా గ్రామ మునందు ప్రవేశించకుండా కాపలా కాస్తారట. అయ్యప్పస్వామి వారు తెల్లని అశ్వమెక్కి వనప్రాంత మంతా తిరుగు తూ నడిచి వచ్చే తన భక్తుల కు వన్యమృగములచే, దుష్ట గ్రహములచే ఎట్టి ఆపదలు కలగనీయక అదృశ్యరూపుడై వారిని శబరిగిరి చేరుస్తారట. దీనిని హరివ రాసనం పాటలో తురగ వాసనం స్వామి సుంద రాసనం అని వర్ణించారు.

## ప్రైవేటు విద్యాసంస్థల వివరాలు కోరుతూ డీఈవోకు దరఖాస్తు..!!

కె.ఆర్.జి.ఆర్ ఆర్మీ ఫౌండేషన్ అధ్యక్షుడు కిరణ్



**చండూర్ అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** చండూరుకు చెందిన కె.ఆర్.జి.ఆర్ ఆర్మీ ఫౌండేషన్ అధ్యక్షుడు లింగోజు కిరణ్ కుమార్ మునుగోడు నియోజకవర్గంలోని( కాలేజీలు, స్కూల్స్) (ప్రైవేటు విద్యాసంస్థలకు సంబంధించిన పూర్తి వివరాలు కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారికి ఆర్టిఐ కింద దరఖాస్తు చేసినట్లు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలకు తెలంగాణ ఎడ్యుకేషన్ యాక్ట్ 1982 ప్రకారం ఇచ్చిన అనుమతులు, గుర్తింపు వివరాలు కోరినట్టు తెలిపారు. విద్యా చట్టం 2009 కింద 25% ఉచిత సీట్లు అమలవుతున్న స్థితి గతులను కోరుతూ దరఖాస్తులో పేర్కొన్నట్లు తెలిపారు. ప్రతి విద్యా సంస్థలో ఉపాధ్యాయుల అర్హత, సంఖ్య, పాఠశాల భవన భద్రత సర్టిఫికెట్లు, స్కూల్ బస్సుల ఫిట్నెస్ లు,డ్రైవింగ్ లైసెన్సులు కోరినట్లు తెలిపారు. ఫీజు రెగ్యులేటరీ కమిటీ ద్వారా ఆమోదించబడిన ఫీజుల వివరాలు అనుమతి లేని ఫీజులు వసూలు చేసిన పాఠశాలలపై తీసుకున్న చర్యలను కోరినట్లు తెలిపారు. ఫంక్షన్ హాల్, బార్ షాపులు లేదా హైవేకు 100 మీటర్ల పరిధిలో ఉన్న పాఠశాలల జాబితా..వాటిపై విద్యాశాఖ తీసుకున్న చర్యలను కోరినట్లు తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో పలు ప్రైవేటు విద్యాసంస్థలలో ప్రమాణాలు పాటించడం లేదని తెలిపారు. కాని ఫీజులు మాత్రం భారీగా దండుకుంటున్నారని, అర్హత లేని ఉపాధ్యాయులను నియమిస్తున్నారని వీటన్నిటిపై కె.ఆర్.జి ఆర్ ఫౌండేషన్ ఉద్యమిస్తుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా తమ ఫౌండేషన్ కృషి చేస్తదని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు తమ వంతు సహాయం ఉంటుందని తెలిపారు...

## ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు వెళ్లిన ఎంపీ సానా సతీష్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ చేరుకుని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ , జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జగ్గంపేట పార్టీ కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గంలో వరదల వల్ల నష్టపోయిన రైతులు, ప్రజల వివరాలు తెలుసుకుని ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ ఎస్ అప్పలరాజు, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, తోట గాంధీ, జీనుమణి బాబు, కొత్త కొండబాబు, వీరం రెడ్డి కాశిబాబు, పైడిపాల సూరిబాబు, జాస్తి వసంత్, భూపాలపట్నం ప్రసాద్, అనుకుల శ్రీకాంత్, తోట గాంధీ, కొండ్రుతూ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జీవిత సాఫల్య పురస్కారంతో ప్రగల్లపాటి కనకరాజు ఘనతగన్నరు



విద్యా, సేవా రంగాల్లో విశిష్ట కృషికి గౌరవప్రదమైన గుర్తింపు





**గోకవరం, అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా పుదుచ్చేరిలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుల కార్యక్రమంలో విద్యా రంగానికి విశేష సేవలందించిన ఆదర్శ విద్యాసంస్థల అధినేత ప్రగల్లపాటి కనకరాజు "విద్యా విభాగంలో జీవిత సాఫల్య పురస్కారం" అందుకున్నారు. ఈ ఘన సమారోహం వాసవి ధర్మ తత్వాలు, సేవా స్ఫూర్తి, విద్యా విలువల సమ్మేళనంగా ఆకట్టుకుంది. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు వి.ఎస్. డైమండ్ కేజీఎఫ్ ఇరుకుల్లా రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం పుదుచ్చేరిలో ఈ కార్యక్రమం జరిగింది. పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి ధీరుకే లక్ష్మీనారాయణన్ చేతుల మీదుగా కనకరాజు పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రగల్లపాటి కనకరాజు మాట్లాడుతూ, "ఈ గౌరవం నా వ్యక్తిగత విజయమేమీ కాదు. నా శ్రీమతి డాక్టర్ నాగమణి ప్రోత్సాహం, మా పిల్లలు, అల్లుళ్లు, అధ్యాపక బృందం సహకారం వల్లే ఈ గుర్తింపు లభించింది. మా విద్యాసంస్థల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అందించడం మాకు గర్వకారణం," అని తెలిపారు. ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ సెక్రటరీ డాక్టర్ నాగమణి మాట్లాడుతూ, కనకరాజు విజయంతో విద్యా విలువలు, సేవా ఆత్మను ప్రతిబింబించారని పేర్కొన్నారు. కనకరాజు విజయానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపినవారిలో ఆదర్శ డైరెక్టర్స్ హారిక సంతోష్, ప్రవల్లిక సంతోష్, కోఆర్డినేటర్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధరావు, వైస్ ప్రిన్సిపాల్ సుజిని, హై స్కూల్ హెడ్‌మాస్టర్ సత్యనారాయణ, అధ్యాపక బృందం కామేష్, ప్రేమ్, డాక్టర్ పైడిరాజు, సంకీర్తన, డాక్టర్ గణేష్, అలాగే కొత్తపల్లి ఆర్యవైశ్య గౌరవాధ్యక్షులు వీరస్వామి, సోదరులు రామమూర్తి, సుబ్బారావు, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఏలేశ్వరం లో ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్ట్ ను సందర్శించిన... ఎంపీ సానా సతీష్, ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాను నేపథ్యంలో నిండుకుండలా ఉన్న ఏలేశ్వరం జలాశయాన్ని స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన రాజ్యసభ ఎంపి సానా సతీష్ బాబుసహాయక చర్యలు చేపట్టిసమర్ధవంతంగా పనిచేసినఅధికారులని,సిబ్బందిని అభినందించిన ఎంపీ సానా సతీష్ఏలేరు జలాశయం దిగువన ఉన్న ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తామని ఎంపీ అన్నారు.మీడియా ప్రతినిధి వివరాలు అడగగా ఏలేరు ఆధునీకరణ ఎప్పటి కప్పుడు వాయిదాల పర్వం కొనసాగుతోంది అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్ళి ఆధునీకరణ పరిష్కారం చేస్తామని ఎంపీ అన్నారు.ఈ కార్యక్రమంలో అధిక పాల్గొన్న కూటమి నాయకులు.

## 500 మంది స్వాములకు భోజనాలు ఏర్పాటు చేసిన గౌతు నాగు.





**ఆలమూరు, అక్టోబర్ 29(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు వియ్యంకుడు గౌతు సుబ్రమణ్యం(నాగు) కత్తిపూడి లోని తన స్వగృహంలో సుమారు 500 మంది స్వామి మాలదారులకు అనగా అయ్యప్ప స్వామి, వెంకటేశ్వర స్వామి, సత్య దేవా దీక్షపరులకు, శివ దీక్ష పరులకు అనేక రకాల వంటకాలతో భోజనాలు ఏర్పాటు చేశారు. డాక్టర్ చల్లా, గౌతు నాగు ముద్దుల మనవడు మాస్టర్ చల్లా జస్విక్ ప్రణయ్ చేతుల మీదుగా స్వాములకు పళ్ళు ఇప్పించడం జరిగినది.భోజనాలు చేసిన స్వాములు అన్నదాత సుఖీభవ అంటూ గౌతు నాగును అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు, చల్లా సుధీర్ కుమార్ దంపతులు,డిపి రావు,నార్గాని సెంథిల్,డాక్టర్ చల్లా ఫాలోవర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలెం గ్రామంలో ఇల్లు కూలిపోయిన వరద బాధిత కుటుంబాల పరామర్శించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా కిర్లంపూడి అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి మండలం తుఫాన్ ప్రభావంతో వీచిన గాలులకు కురిసిన వర్షాలకు పాలెం గ్రామంలో చిక్కిరెడ్డి సోమరాజ ఇల్లు కూలిపోయింది.అదే గ్రామంలో సమ్మిటి అనంతలక్ష్మిపెంకుటిల్లు పూర్తిగా కూలిపోయాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు . వారి కుటుంబాలను పరామర్శించారు . వారికి బియ్యం బస్తాలు నిత్యవసర సరుకులు ఆర్థిక సాయం అందించారు. క్లస్టర్ ఇంచార్జ్ పాఠం శెట్టి మురళీకృష్ణ, పాలెం గ్రామ టిడిపి నాయకులు ఆళ్ల రవి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు ఎవరు అధైర్య పడవద్దు అన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా కూలిపోయిన ఇంటికి రేకుల షెడ్డు నిర్మాణానికి మెటీరియల్ అందిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని విధాల ఆదుకుంటారని ప్రభుత్వ సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు వీరం రెడ్డి కాశిబాబు, తోట గాంధీ ఏలేరు డిసి వైస్ చైర్మన్ నీలం శ్రీను, అడబాల కొండబాబు దాడి సుబ్బారావు పోతుల సత్యనారాయణ తాసిల్దార్ చిరంజీవి ఎంపీడీవో హరికృష్ణ వీఆర్వోలు పాల్గొన్నారు.

## జగ్గంపేట వార్డు సభ్యులు కోడూరి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం సీతానగరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు జగ్గంపేట గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కోడూరి సత్యనారాయణ, శివరామకృష్ణ ల తండ్రి వెంకట్రావు ఇటీవలే మరణించడంతో బుధవారం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ సీతానగరంలోని సత్యనారాయణ స్వగృహంలో వెంకట్రావు చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం కోడూరి సత్యనారాయణ, శివరామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, పాండ్రంగి రాంబాబు, రాయి సాయి, కోడూరి రంగారావు, తాతినేని నాగేశ్వరరావు, పిండి రెడ్డమ్మ, కోడూరి శ్రీను, ఉప్పులూరి పల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది.

కొత్తపేట ఎమ్మెల్యే బండారు.



**ఆలమూరు, అక్టోబర్ 29(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలంలో "మొ%శీ%థా" తుఫాను వలన కురుస్తున్న భారీ వర్షాలకు నేల కొరిగి తడిచిన వరి పంట పొలాలను బుధవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు.పంట నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే బండారు అన్నారు. గాలి వానను సైతం లెక్కచేయకుండా పంట నష్టాన్ని ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించి నివేదికను సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తుఫాన్ నేపథ్యంలో ప్రత్యేక అధికారిగా నియమించిన లక్ష్మీ ప్రత్యూష,తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబు, ఎంపీడీవో ఏ రాజు, మండల వ్యవసాయ అధికారిణి మీనా, కూటమి నాయకులు,రైతులు, రెవెన్యూ సిబ్బంది,అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావానికి నేల కూలిన ఇల్లు,విద్యుత్ స్తంభాలు



**జి.మాడుగుల, అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** తుఫాన్ ప్రభావంతో మండలంలో పలు చోట్ల విద్యుత్ స్తంభాలు నేల కూలాయి.ఉరుము గ్రామ సమీపంలో హైవే రహదారి కోసం తవ్విన చుట్టూ విద్యుత్ స్తంభం ఉండటంతో తుఫాన్ గాలి ప్రభావంతో రోడ్డుపై విద్యుత్ స్తంబాం నేలకొరిగింది.విద్యుత్ వైర్లను పడిపోయిన స్తంభానికి అంటుకునే ఉన్నాయి. గ్రామస్తులు సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. అధికారులు వెంటనే రహదారి నుండి స్తంభాన్ని బయటకు తీసి విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా కొనసాగించారు. పెద్దలంక గ్రామంలో ఇంటిపైకి స్తంభం పడిపోయింది.వంజరి పంచాయతీ గింది మెలకా కొర్ర కార్తీక్ ఇల్లు,జి.మాడుగుల పంచాయతీ వై. బి. గొందూరులో సోమెలి బంగార్ రాజు ఇల్లు వర్షం దాటికి కూలిపోయింది. సోలభం ఘాటీ రోడ్ లో కొండచరియలు విరిగి పడిపోవడంతో స్థానిక సర్పంచ్ హనుమంత రావు, తహశీల్దార్ రాజ్ కుమార్, పంచాయతీ రాజ్ జే ఈ ఈ మాణిక్యం లు జేసీబీ తో రహదారికి పడిన మట్టిని తొలగించారు.పాలమామిడి పంచాయతీ లో కిలో నాగేశ్వర రావు ఇంటిపై చింత చెట్టు కూలిపోయింది.

## అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మేలు చేయండి

బిజెపివైయం రాష్ట్ర నాయకులు గుండారపు.ఈశ్వర్.



**పుల్లలచెరువు, అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాన్ ప్రభావంతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని బీజేపీవైఎం రాష్ట్ర నాయకులు గుండారాపు. ఈశ్వర్ ఒక ప్రకటనలో కోరారు. తుఫాన్ నేపథ్యంలో అన్ని గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టి, నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ స్ప్రేచేసి, మురుగుకాలువల్లో మురుగును తొలగించాలన్నారు. తద్వారా అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉండదన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు పంటలను నష్టపోయిన రైతులకు అండగా ఉండి, పారదర్శకంగా పంట నష్ట పరిహారం నమోదు చేసి అర్హులైన రైతులకు న్యాయం చేయాలన్నారు. పంటల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతుల పొలాల్లోకి వెళ్లి అవగాహన కల్పించాలని కోరారు. రెవిన్యూ అధికారులు గ్రామాల్లో ఇల్లు లేని అర్హులను గుర్తించి, కొత్త ఇల్లు మంజూరు అయ్యేలా చూడాలని కోరారు. తుఫాన్ తీవ్రతతో గ్రామాల్లోని రోడ్లు దెబ్బతిని అధ్వాన్నంగా మారాయని, వెంటనే వాటికి మరమ్మత్తులు చేసేలా చూడాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖాధికారులు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి, అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని కోరారు. విద్యుత్ అధికారులు పొలాల్లో దెబ్బతిన్న విద్యుత్ పరివర్తకాలు రైతులకు ఇబ్బందులు లేకుండా వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని శాఖల అధికారులు, సమన్వయంతో పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా కలెక్టర్ తగు ఆదేశాలను జారీ చేయాలని కోరారు.

## పంట బోధి సమస్యను పరిష్కరిస్తాం

-ఎమ్మెల్యే బండారు.



**ఆలమూరు, అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని జొన్నాడ గ్రామంలో నామాలతోట వారి కాలనీ వద్ద ఎప్పటినుండో ఉన్న పంట బోధి సమస్యను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బుధవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. పంట బోధి సరిగా లేకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు, వర్షాకాల సమయంలో వరద నీరు వల్ల పరిసర ప్రాంతంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఆయన అధికారులతో మాట్లాడి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి), నామాల సూరిబాబు,మేడపాటి రామారెడ్డి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, ఎంపీటీసీ మారిశెట్టి శ్రీనివాస్, తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబు, ఎంపీడీవో ఏ రాజు, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీ ప్రత్యూష, వ్యవసాయ అధికారిణి మీనా,తదితరులు పాల్గొన్నారు.

## కొంతంగి కొత్తూరు రోడ్డులో రెండు బైకులు ఢీ..

తృటిలో తప్పిన ప్రమాదం..

రోడ్డుకు ఇరువైపులా తుప్పలు పెరిగిపోవడమే ప్రమాదాలకు కారణం..

ఆర్ అండ్ బి అధికారులు చర్యలు చేపట్టాలి..

జనసేన నాయకులు గొర్లి నాగేశ్వరరావు..





**శంఖవరం, అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని శాంతి ఆశ్రమం అడ్డు రోడ్డు నుండి కొంతంగి కొత్తూరు గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా తప్పురోడ్డుకు ఇరువైపులా తుప్పలు పేరుకుపోవడంతో పేరుకుపోవడంతో మళ్లింపుడు వద్ద తరచుగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. బుధవారం మధ్యాహ్నం కొంతంగి కొత్తూరు గ్రామానికి చెందిన చెందిన అప్పన రాంబాబు కత్తిపూడి నుండి కొంతంగి కొత్తూరు వైపు వెళ్తుండగా కొత్తూరు నుండి కత్తిపూడి వెళ్తున్న గరగపండు మళ్లింపు వద్ద తుప్పలు బాగా పేరుకుపోవడంతో రెండు బైకులు ఢీ కొట్టుకుని ఛిద్రిమయ్యాయి అదృష్టవశాస్తూ ఎవరికీ ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. సంఘటన జరిగిన వెంటనే జనసేన నాయకులు రైల్వే డివిజనల్ బోర్డ్ కమిటీ మెంబర్ గొర్లి నాగేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకుని తన సొంత ఖర్చులతో బైక్ రిపేర్ చేయిస్తానని హామీ ఇచ్చి సమస్య పరిష్కార దిశగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ప్రతిరోజు ఇదే మార్గం నుండి అనేకమంది ప్రయాణికులు ప్రయాణిస్తూ ఉండడం వలన తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నయని దీనిపై ఆర్ అండ్ బి అధికారులు వెంటనే చొరవ చూపి సమస్యను పరిష్కరించవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

# 56.8 ఎం.ఎం.వర్షపాతం నమోదు

**జి. మాడుగుల అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** తుఫాన్ వల్ల మండలంలో 56.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యిందని తహాశీల్దార్ రాజ్ కుమార్ గిడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి 8.30 నిమిషాల నుండి బుధవారం ఉదయం 8 గంటలకు 56.8 ఏం ఏం గా నమోదు అయినట్టు ఆయన తెలిపారు.మండలంలో తుఫాన్ వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ఆయన తెలిపారు. నష్టా నివారణ తుఫాన్ తగ్గిన తర్వాత పూర్తి స్థాయిలో అందిస్తామని తహాశీల్దార్ అన్నారు.

# పోలీసు వారిచే నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన

మొత్తం 246 యూనిట్ల సేకరణ.

రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు:సీ ఐ శ్రీనివాస రావు





**బెల్లంపల్లి అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బుధవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ ఉత్సవాలల్లో భాగంగా బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీసు వారిచే బెల్లంపల్లి పట్టణంలో గల పద్మశాలి భవన్లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ%శీ%లో బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది అందరు చురుకుగా పాల్గొన్నారు.బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ యంత్రాంగం అంతను బెల్లంపల్లి చుట్టుపక్కల గ్రామాల యువకులను,ప్రజలను ప్రోత్సహించి, రక్తదానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఏసీపీఎ.రవికుమార్,పట్టణ సీఐ కే. శ్రీనివాసరావు,రూరల్ సీఐ హానూక్, ఇతర ఎస్సైలు సిబ్బంది అందరూ కూడా స్వయంగా రక్తదానం చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి బెల్లంపల్లి చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు.మొత్తం సుమారుగా 246 యూనిట్ల రక్తదానం చేయడం ద్వారా చేయడం ద్వారా రామగుండం కమిషనరేట్ లోనే అత్యధికంగా రక్తదాతలను సేకరించిన ఘనత బెల్లంపల్లి సబ్ డివిజన్ కు దక్కింది. ఈ యొక్క కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి ఏ.రవికుమార్,బెల్లంపల్లి పట్టణ సిఐ కే.శ్రీనివాసరావు,రూరల్ సీఐ అనూక్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, తాండూర్ సిఐ శ్రీదేవయ్య,బెల్లంపల్లి సబ్ డివిజన్ సంబంధిత ఎస్సైలు కానిస్టేబుల్ ఇతర పోలీస్ సిబ్బందితోపాటు బెల్లంపల్లి చుట్టుపక్కల ప్రజలు,యువతీ యువకులు చురుకుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బెల్లంపల్లి సబ్ డివిజన్ ప్రజలకు, బెల్లంపల్లి పట్టణ ప్రజలకు,యువతకు, అన్ని వర్గాల ప్రజలకు రెడ్ క్రాస్ బృందానికి బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, బెల్లంపల్లి 1 టౌన్ సి ఐ కే.శ్రీనివాసరావు, కృతజ్ఞతలు తెలియచేశారు...

# గ్రామపంచాయతీ వాటర్ సరఫరా కిష్టయ్య మరణం తీరని లోటు....

కిష్టయ్య పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎరుకల....





**తుర్కపల్లి అక్టోబర్ 29. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామ పంచాయతీలో గత 40 సంవత్సరాలుగా నీటి సరఫరా విభాగంలో విధులు నిర్వహిస్తున్న పోతరాజు కిష్టయ్య మరణం తీరని లోటు అని మండల కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు, ఎరుకల కుమారస్వామి ఫౌండేషన్ చైర్మన్ ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం నాడు కిష్టయ్య మరణించిన విషయం తెలుసుకున్న ఆయన హుటాహుటిన కిష్టయ్య నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహంపై పూలమాలుసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల ఓదార్చి మనోధైర్యం కల్పించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నిధుల నుండి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించినట్లు చెప్పారు. గత గత 40 సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో ఎంతో నమ్మకంగా పనిచేసే కిష్టయ్య మరణం గ్రామానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరపల్లి ఐలయ్య, గ్రామ పుర ప్రముఖులు, ప్రజలు, కిష్టయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# అధిక వడ్డీలు వసూలు చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవు..!!

చండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.ఆదిరెడ్డి



**చండూరు మండలం. అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** అధిక వడ్డీలు వసూలు చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని చండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. ఆదిరెడ్డి హెచ్చరించారు.సోమవారం రాత్రి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తాలో అధికవడ్డీలు, సైబర్ నేరాలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్, ఆన్లైన్ బెట్టింగ్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అధిక వడ్డీలు వాసులు చేసే వారికి భయ పడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్లైనబెట్టింగ్స్ ద్వారా మోసపోవకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. అనుమా నాస్పద లింకులు క్లిక్ చేయరాదని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల ప్రాణనష్టం జరుగుతోందని అధిక వడ్డీలు డ్రంక్ %ు%నేరాలు, దొంగతనాలు, సెట్టింగ్స్ మరియు దలగు అంశాల పై సదస్సు పోలీస్ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎస్సై ఇరుగు రవి, పోలీస్ సిబ్బంది, వ్యాపా రవేత్తలు, విద్యార్థులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# కుడకుడ రోడ్డుకి మోక్షం ఎప్పుడు?

తక్షణమే రోడ్లపై ఉన్న గుంటలను పూడ్చాలి.

సూర్యాపేట నుండి దంతాలపల్లి రోడ్డును నాలుగు లైన్లుగా మార్చాలి

– కొత్తపల్లి రేణుక సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి



**సూర్యాపేట, అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** నిత్యం రద్దీగా ఉండే కుడకుడ రోడ్డును నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి నాలుగు లైన్లుగా మార్చాలని డిమాండ్ చేస్తూ వర్షంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రం కుడ కుడ రోడ్డులోని క్రికెట్ అకాడమీ ముందు గుంటలు పడ్డ రోడ్డు దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఈ రోడ్డుపై పడిన గుంతలను తాత్కాలికంగా నాణ్యత లోపంతో మరమ్మత్తులు చేసి దులుపుకు పోతున్న అధికారులు దీనికి శాశ్వత పరిష్కారం చూపలేకపోతున్నారని అన్నారు.గతంలో అనేక సార్లు మా పార్టీ ఆధ్వర్యంలో ఈ రోడ్డుపై ధర్నా నిర్వహించగా తాత్కాలిక మరమ్మతులు చేశారు కానీ గుంతలు పూడ్చిన రెండు రోజులకే మళ్లీ గుంతలు పడి వాహనదారులు ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఈ రోడ్డుపైన రోజుకు సుమారు లక్ష వాహనాలు తిరుగుతాయని,ఇంత రద్దీగా ఉన్న రోడ్డుని నిర్లక్ష్యం చేస్తూ, జనాలను ఇబ్బందులకు గురి చేయడం తగదని అన్నారు.ఈ రోడ్డు గుంటలు పడి ఇరుకుగా ఉండటం వల్ల టూ వీలర్స్ ప్రమాదాలకు గురై చనిపోతున్న, అనేకమంది దెబ్బలు తగిలి హాస్పిటల్ లో పాలవుతున్నా ప్రభుత్వానికి చలనం లేదు అన్నారు. తక్షణమే కలెక్టర్ గారు స్పందించి నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో ఉన్న గుంతలను పూడ్చి మరమత్తులు చేపట్టాలన్నారు.అదే విధంగా సూర్యాపేట కొత్త బస్టాండ్ నుండి దంతాలపల్లి వరకు ఉన్న రోడ్డు నాలుగు లైన్ల రోడ్డుగా నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల మా పార్టీ ఆధ్వర్యంలో పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ పట్టణ కమిటీ సభ్యుడు ఐతరాజు వెంకన్న,పిఓడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యులు ఐతరాజు పద్మ, గౌరమ్మ,విన్ను,ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టమొచ్చిందంటే మేమే ముందుంటాం



ప్రజల మన్ననలు పొందుతున్న కొయ్యూరు పోలీసులు



**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ రాష్ట్రవ్యాప్తంగా బీభత్సం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు కొయ్యూరు పోలీసులు మండలంలో వర్ష ప్రభావంతో ఈ చిన్న సంఘటన జరిగిన ఆ ప్రాంతానికి వెళ్లి ప్రజలను ఓదార్చడం, ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేస్తూ ప్రజా సేవలో మేమే ముందున్నామంటూ నిరూపిస్తున్నారు. కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో చింతవానిపాలెం రహదారిలో రోడ్డుకు అడ్డంగా చెట్టు పడి ప్రయాణికులు వెళ్లేందుకు వీలు లేకపోవడంతో వెను వెంటనే కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు కొయ్యూరు మంపఎస్సైలు కిషోర్ వర్మ శంకర్రావు ఆ ప్రాంతానికి వెళ్లి చెట్లను స్థానికులు సహకారంతో వాటిని తొలగించి రహదారిని పునరుద్ధించారు. అదే విధంగా చింతాలమ్మ ఘాట్ రోడ్లో ప్రయాణాలు ప్రమాదపరితంగా ఉండడంతో మంగళవారం రాత్రి నుండి ఈ రహదారిలో వాహనాలను నిలుపుదల చేశారు. అదేవిధంగా నర్సీపట్నం నుండి చింతపల్లి వెళ్లే రహదారిలో డౌనురు సమీపంలో ఉన్న తురబాడగడ్డ రోడ్డుపై నుండి ఉధృతంగా ప్రవహించడంతో పోలీసులు గస్తీ నిర్వహించి ప్రయాణికులు రాకపోకలు నిరుపేదల చేశారు. అలాగే రావణాపల్లి పంచాయతీలో రేవడి వీధికి చెందిన గిరిజన కుటుంబానికి చెందిన పూరే గుడిసె పాక్షికంగా కూలిపోవడంతో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చంద్ర రావు తో కలిసి వెళ్లి వారిని ఓదార్చారు. ఆ కుటుంబాన్ని మరో ప్రాంతంలో నివసించే విధంగా ఏర్పాటు చేశారు అనంతరం కొయ్యూరు సీఐ మాట్లాడుతూ భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు పంట పదాలకు వెళ్లకుండా ఉండాలని అలాగే చెట్లు వద్ద ఎత్తైన భవనాలువద్ద నిలుచును ఉండకూడదని సూచించారు. ఈ విధంగా మండలంలో తుఫాను కారణంగా ఎక్కడ ఏ సంఘటన చోటుచేసుకున్న ఆ ప్రాంతానికి పోలీసు లు చేరుకొని ప్రజలందరికీ మనోధైర్యం ఇస్తున్నారు. దీంతో గిరిజన ప్రాంత ప్రజల యొక్క మన్ననలు పోలీస్ అధికారులు పొందుతున్నారు.

# ప్రజల బీమా సొమ్మును ఆదానికి అప్పగించిన కేంద్ర ప్రభుత్వం

డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే డిపిఐ శతజయంతి ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి....

మెంత తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి....

సిపిఐ జాతీయ కార్యదర్శి వెంకట్ రెడ్డి డిమాండ్....





**భువనగిరి అక్టోబర్ 29. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలు తమ జీవిత భద్రత కోసం దాచుకున్న బీమా సొమ్మును తన అనుయాయులు అయిన ఆదానికి అప్పజెప్పడం అత్యంత దుర్మార్గమైన చర్యగా సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి అభివర్ణించారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా నాయకులు ఎండి ఇమ్రాన్ అధ్యక్షతన జరగగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎల్ఐసి అనేది కోట్లాది ప్రజల నమ్మకానికి ప్రతీక అని గుర్తు చేశారు. ఈ సంస్థను ప్రైవేటు కంపెనీల చేతుల్లోకి వదిలేయడం అంటే ప్రజల భవిష్యత్తుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆటలాడమేనని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను, ప్రజల సొమ్మును కార్పొరేట్లకు బహుమతిగా ఇస్తూ, ప్రజారంగ సంస్థలను క్రమంగా బలహీన పరుస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తిప్పికొట్టేందుకు ప్రజలు బలమైన ప్రజా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం వేదికగా డిసెంబర్ 26న జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించే బహిరంగ సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతటి గొప్ప కార్యక్రమంలో పార్టీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేస్తూ, ప్రజలను బహిరంగ సభకు తరలించాలని పిలుపునిచ్చారు. సిపిఐ 100 సంవత్సరాల మహాప్రస్థానంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్మించిందని గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర పోరాటంలో అగ్రభాగాన నిలిచి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి, రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ దేనని స్పష్టం చేశారు. ట్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలపాలని కోరారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంటలు నష్టపోయి రైతాంగం తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. తడిసిన వరి ధాన్యం, పత్తి పంటలకు ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వరి, పత్తి తీమా శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా, వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. వరి ధాన్యాన్ని కడవకుండా కాపాడడానికి రైతులకు సరైన వసతులను ప్రభుత్వమే కల్పించాలని కోరారు. ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చెడే చంద్రయ్య, జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య, కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, బచ్చనగొని గాలయ్య, చెక్క వెంకటేష్, కుసుమని హరిచంద్ర, ఏశాల అశోక్, పల్లె శేఖర్ రెడ్డి, చిగుర్ల లింగం, వీరబోయిన మహేందర్, గాదెగాని మాణిక్యం, అన్నెపు వెంకటేష్, కల్లేపల్లి మహేందర్, రేఖల శ్రీనివాస్, దాసరి లక్ష్మయ్య, గోరేటి రాములు, బబ్బూరి శ్రీధర్, ఆలేటి బాలరాజు, ఇంజ హేమలత, వడ్లకొండ భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు....

# నిబంధనలకు అనుకూలంగా వాహనాలను నడపాలి....



నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు...

సీఐ యాలాద్రి హెచ్చరిక....

**ఆలేరు అక్టోబర్ 29. (అఖండభూమి న్యూస్):** వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి వాహనాలు నడపాలని ఆలేరు సిఐ యాలాద్రి వాహనాల డ్రైవర్లకు సూచించారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పోలీస్ స్టేషన్లో అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి, వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల కర్నూల్ లో జరిగిన బస్సు ప్రమాదంలో ఒక నిర్లక్ష్యం వల్ల వందల కుటుంబాల జీవనాన్ని చిన్నాభిన్నం చేశాయని చెప్పారు. ఒక వాహన డ్రైవర్ మద్యం సేవించి వాహనాన్ని నడపడం వలన జరిగిన ప్రమాదంలో 20 మంది సజీవ దహనం కావడం బాధాకరమని అన్నారు. మరణించిన 20 మంది వెనక ఉన్న 20 కుటుంబాలలో ఆవేదన, ఆక్రందనలు మిగిలాయని తెలిపారు. మద్యం సేవించి ప్రమాదానికి కారణమైన శంకర్ కుటుంబం సైతం రోడ్డున పడిందని అన్నారు. ఒకరి తప్పక అడుగు అనేకమంది జీవితాలను మార్చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సును నడిపిన డ్రైవర్, క్లీనర్, యాజమాని జైలు పాలు అయ్యారని చెప్పారు. ట్రావెల్స్ యాజమాన్యం కార్యాలయాలు మూసివేయడంతో ఆ సంస్థ పై ఆధారపడి జీవిస్తున్న వందలాదిమంది ఉద్యోగులు, ఉద్యోగాలు కోల్పోయి తమ కుటుంబాలను పోషించుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ సంఘటన అనంతరం దాదాపు 250 కుటుంబాలు ఈ ఒక్క ప్రమాదం వల్ల ఆర్థికంగా, మానసికంగా కుమిలిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నాయని అన్నారు. వ్యాపారాలు మూతపడడంతో ఆ సంస్థ పై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు అప్పులలో మునిగిపోయి, నెలనెలా చెల్లించాల్సిన ఈఎంఐ, అద్దెలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నాయని చెప్పారు. ఒకరి నిర్లక్ష్యం వలన వందలాదిమంది జీవితాలను నాశనం చేసే ఇలాంటి సంఘటన భవిష్యత్తులో జరగకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే ముందు ప్రభుత్వం నిబంధనలను పాటించాలని సూచించారు. తల్లితండ్రులు తమ పిల్లలు రాత్రి 10 దాటిన తర్వాత ఎక్కడ ఉన్నారో గమనించి, తమ నివాసాలకు రప్పించేందుకు కృషి చేయాలని కోరారు. నా పిల్లలు అలాంటివారు కాదు అనే నమ్మకాన్ని మించి, నా పిల్లలు జాగ్రత్తగా ఉండాలనే సంకల్పంతో ప్రతి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి వాహనాలు నడిపే వారి పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అడ్డువచ్చిన శక్తులను ఢీకొట్టే శక్తి బిజెపికే ఉంది..



అదే మహిళా శక్తితో సాధ్యం...

జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిని గెలిపించి తీరుతా...!





**హైదరాబాద్ ప్రతినిధి అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** కే.బి.రాజు. అడ్డు వచ్చిన శక్తులను ఢీ కొట్టి జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి లంకాల దీపక్ ను గెలిపించే శక్తి మహిళాలాలకే సాధ్యమవుతుందని రంగారెడ్డి జిల్లా బిజెపి సీనియర్ నాయకురాలు కొత్తపల్లి పద్మ ధీమా వ్యక్తం చేశారు, బిజెపి రాష్ట్ర నాయకులు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంటెస్ట్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ అభ్యర్థిని గెలిపించే వరకు ప్రతి కాలనీలను పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుని ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే మా లక్ష్యంగా, గెలుపొందే బిజెపి అభ్యర్థి లంకల దీపక్ దృష్టికి తీసుకువస్తామని కొత్తపల్లి పద్మ పేర్కొన్నారు, టిఆర్ఎస్ కాంగ్రెస్ ఇతర పార్టీలు బిజెపి పార్టీపై విరోచితమైన ఆరోపణలు చేసిన వాటిని ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు, ఇదేవిధంగా సర్పంచ్ ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలో సైతం బీజా బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపొందడం ఖాయమన్నారు, అనాలోచితమైన ఆలోచనలో పడ్డ కేటీఆర్ మైండ్ ఎఫెక్ట్ అయిందని దుయ్యబట్టారు, పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని తండ్రి కొడుకు చెల్లెలు మామ తెలంగాణలో ఉన్న భూములను కేక్ ముక్కలాగా భాగాలు పంచుకున్నారని దుయ్యబట్టారు, జొన్న రొట్టె తినడానికి పిండి లేని కెసిఆర్ ఈనాడు సొంత భూములు కొని సోనా బియ్యం ఎలా పండిస్తున్నాడని ఆమె ప్రశ్నించారు, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేసి, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు, అదేవిధంగా జూబ్లీహిల్స్ ప్రజలు ప్రస్తుత ఎన్నికలలో లాంటి భయం లేకుండా తమ ఓటును బిజెపికే వేసి కేంద్ర ప్రభుత్వం యువత కోసం ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేసుకోవాలని ఆమె కోరారు, మోడీ ప్రభుత్వంలో నిరుపేదలు పేదలుగా ఉండకూడదని మోడీజీ ఎన్నో పథకాలను మంజూరు చేశారని వాటిని సద్వినియోగపరచుకోవడం మన వంతు బాధ్యతగా స్వీకరించాలన్నారు, సమస్యలతో తల్లడిల్లుతున్న జూబ్లీహిల్స్ ను మన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ ముందుకు వస్తున్నాడన్నారు, అలాంటి వారిని గెలిపించడం మన బాధ్యతగా భావించాలని బిజెపి సీనియర్ నేత కొత్తపల్లి పద్మ జూబ్లీహిల్స్ ప్రజలను విజ్ఞప్తి చేశారు, వాడవాడల్లో బిజెపి పార్టీ నినాదాలతో ఓటర్లను ఆకట్టుకుంటున్న కొత్తపల్లి పద్మను ప్రచారాన్ని చూసి విపక్ష పార్టీలు ఓర్వలేక పోతున్నాయని ఆరోపించారు, ఓటు ఏ విధంగా ముసలి వాళ్లు వేయాలో అన్ని వివరాలను పద్మ వృద్ధులకు ప్రచారంలోనే సూచనలు ఇచ్చారు, ఇలాంటి బృహత్తరమైన కార్యాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలన్నారు, రాబోయే కార్పొరేట్ ఎన్నికలలో కూడా కార్పోరేటర్లు బిజెపి అభ్యర్థులే గెలుపొందుతారని పేర్కొన్నారు, దీంతో జూబ్లీహిల్స్ ప్రజలలో ఆనందం నింపారు, కేంద్ర ప్రభుత్వం ఉన్నంతవరకు జూబ్లీహిల్స్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగవని పద్మ స్పష్టం చేశారు, రోజు రోజుకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని రాజేంద్రనగర్, షేక్పేట్,బోరబండ, సంబంధిత డివిజన్లలో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారాన్ని ముమ్మారం చేశారు, అలాగే రాబోయే ఎన్నికలలో బిజెపి పార్టీ నుండి ఎమ్మెల్యే గా మారబోయిన రవికుమార్ యాదవ్ 100% గెలుపు ఖాయమని ఆమె స్పష్టం చేశారు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలలో ఆయన మాట్లాడే టాక్ ప్రజలకు వినపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా సీనియర్ నాయకురాళ్లు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# సిజెఐ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా పరిగణించాలి

నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ




**సూర్యాపేట, అక్టోబర్ 29,(అఖండ బూమి న్యూస్):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై సుప్రీంకోర్టులో జరిగిన దాడికి నిరసనగా హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నవంబర్ 1న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. బుధవారం జిల్లా కోర్టులో సీనియర్ న్యాయవాది దపుకు మల్లయ్య ఆధ్వర్యంలో న్యాయవాదులతో జరిగిన సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ జస్టిస్ గవాయ్ మహారాష్ట్రలోని మహర్ కులంలో జన్మించాడని, ఆయన ఎంతో కష్టపడి న్యాయవాద వృత్తిని చేపట్టారని అంచలంచెలుగా ఎదుగుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆయన పదవి బాధ్యతలు చేపట్టారని అటువంటి వ్యక్తిపై ధర్మం పేరుతో దాడి చేయడం అమానుషమని అన్నారు. విశ్వాసాల పేరుతో ధర్మం ముసుగులో న్యాయమూర్తి పై దాడి చేస్తే చట్టపరిధిలోకి రాదా అని ఆయన ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని అన్ని రాజకీయ పక్షాలు ఖండించాయి తప్ప ఏ ఒక్కరు కూడా నిరసన కార్యక్రమం చేపట్టలేదని అన్నారు. ఎంఆర్ పిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద, మండల కేంద్రాలలో నిరసనలు చేపట్టామని అన్నారు. చట్ట ప్రకారం ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేయాలని కానీ ఎటువంటి కేసులు నమోదు కాలేదని ఇది చాలా విచారకరమని ఆయన చెప్పారు. ఇటువంటి సంఘటన జరిగినప్పుడు పోలీసులు వెంటనే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఎందుకు పరిగణలోకి తీసుకోలేదని ప్రశ్నించారు. జస్టిస్ గవాయ్ పై దాడిని దళితుల ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా తాము భావిస్తున్నామని, భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావించాలని ఎమ్మార్పీఎస్ పిలుపునిస్తుందని ఆయన అన్నారు. ధర్మం గురించి ప్రశ్నించే అధికారం సిజెఐ కి లేదా అని ప్రశ్నించారు. గతంలో అయోధ్య కేసు విషయంలో శ్రీ రాముడు అయోధ్యలో వున్నాడనడానికి ఆధారాలు వున్నాయా అని న్యాయమూర్తి ప్రశ్నించారని తెలిపారు. పార్లమెంటు కన్న భారత రాజ్యాంగం గొప్పదని, రాజ్యాంగ మౌళిక సూత్రాలను పార్లమెంటు మార్చలేదని తెలిపారు. నవంబర్ 1 హైదరాబాదులో జరిగే నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజా సంఘాలు ఉద్యమకారులు,న్యాయవాదులు పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సూర్యాపేట అధ్యక్షులు కొంపెల్లి లింగయ్య, సుంకరబోయిన రాజు, దావుల వీరప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ షఫివుల్లా, ఫరిదుద్దిన్, నూకల సుదర్శన్ రెడ్డి, వసంత సత్యనారాయణ పిళ్లై, ఎమ్మార్పీస్ ఎంఎస్పి సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న, రెబల్ శ్రీను, ఎర్ర వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భీమిరెడ్డి నరసింహారెడ్డి పోరాట ఫలితమే శ్రీరాంసాగర్ రెండవ దశ సాధన




ముఖ్యమంత్రి ప్రకటనను వెనుకకు తీసుకుని కాలువకు బి.యన్.రెడ్డి పేరు నామకరణం చేయాలి.

ఎం సి పి ఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.

**సూర్యాపేట, అక్టోబర్ 29,(అఖండ బూమి న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కృష్ణ గోదావరి నది జలాల అను సంధానకర్త భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత సామాజిక న్యాయ రథసారథి విప్లవాల ఎర్ర సూర్యుడు కరివిరాల కొత్తగూడెం ఎర్రజెండా ముద్దుబిడ్డ శ్రీరాంసాగర్ రెండవ దశ సాధన సాధించిన పోరాటాల భీముడు ఎం సి పి ఐ (యు) పోలిట్ బ్యూరో సభ్యులు అమర జీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యులు పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు నామకరణం చేయాలని ఎం సి పి ఐ యు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యంసిపిఐ(యు) సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ ఏపూరి సోమన్న అధ్యక్షతన జరిగింది.

**ఈ సమావేశానికి హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ**

బి.యన్ రెడ్డి సాయుధ పోరాటం నుండి మొదలుకొని రెండుసార్లు ఎమ్మెల్యేగా మూడుసార్లు ఎంపీగా 25 సంవత్సరాలు ప్రజా ప్రతినిధిగా ఎన్నికై చట్టసభలలో ప్రజల పక్షాన ప్రాతినిధ్యం వహించి తన యొక్క కంచు కంఠాన్ని అసెంబ్లీ పార్లమెంటులో వినిపించి ప్రజలకు సాగునీరు తాగునీరు అందించాలని పరితపించి ప్రజా ఉద్యమాలను నిర్మించి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టించి కాల్వ కోసం బడ్జెట్ కేటాయింపు చేసి కేంద్ర జల వనరుల శాఖ మంత్రి చే కాలువను సర్వే చేయించి అధికారులతో చర్చలు జరిపి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 1996 మార్చి ఆరో తారీఖున ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మిర్యాలగూడ ఎంపీగా ఉన్న బి.యన్.రెడ్డి స్వయంగా దగ్గర ఉండి తుంగతుర్తి నియోజకవర్గ తిరుమలగిరి మండల ప్రగతి నగర్ పనిగిరి వద్ద స్వయంగా దగ్గర ఉండి కాలువకు శంకుస్థాపన చేయించిన వీరుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి ,1999 సంవత్సరము దామోదర్ రెడ్డి శిలాఫలకం వద్ద రక్త తర్పణం చేశారని వెంకన్న గుర్తు చేశారు ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రులతో నీటిపారుదల శాఖ మంత్రులు కడియం శ్రీహరి ,పొన్నాల లక్ష్మయ్య తో అనేకసార్లు చర్చలు జరిపి ఉత్తరాలు రాసి మైలారం స్టేజి వద్ద మండుటెండలు సదస్సులు రాస్తారోకోలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి గోదావరి నీరు చూసి తీరుతానని పరితపించి 2008 మే 9 వ తేదీన మరణించారని మే 16న సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన బి.ఎన్.రెడ్డి సంతాప సభలో ఆనాటి హెూంశాఖ మంత్రి జానారెడ్డి మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ప్రభుత్వం తరఫున ఎస్సారెస్పీ కాలువకి బి.యన్ రెడ్డి పేరు పెడతామని ప్రకటించిన విషయం ప్రజలు మర్చిపోలేదని గాదగోని రవి గుర్తు చేశారు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేకసార్లు ఉమ్మడి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి కి తుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్ కి కాలువకు భీమిరెడ్డి పేరు పెట్టాలని వినతిపత్రాలు ఇవ్వటం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు బి.యన్.రెడ్డి వర్ధంతి సభలో హాజరై అసెంబ్లీలో చర్చించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి శ్రీరామ్ సాగర్ రెండవ కాలువకు భీమిరెడ్డి పేరు పెట్టిస్తానని హామీ ఇచ్చారని వెంకన్న తెలిపారు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి దినకర్మలకు వచ్చిన ముఖ్యమంత్రి తొందరపడి కాలువకు దామోదర్ రెడ్డి పేరు ప్రకటించారని పునర్ ఆలోచించి ఆ ప్రకటనను వెనక్కి తీసుకొని శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు నామకరణం చేయాలని ప్రభుత్వానికి గాదగోని రవి విజ్ఞప్తి చేశారు . అలాగె సూర్యాపేట జిల్లా కు బి యన్ పేరు పెట్టాలని, ట్యాంక్ బండ్ పై కామ్రేడ్ బి యన్ విగ్రహం పెట్టాలని, హైదరాబాద్ లో బి యన్ స్మారక విజ్ఞాన కేంద్రం నిర్మాణం చేయాలని, తెలంగాణ కే వన్నె తెచ్చిన మహానుభావుడు కామ్రేడ్ బి యన్ పేరు భవిష్యత్ తరాలకు అందించటానికి, పాఠ్యాంశాల లో బి యన్ చరిత్ర చేర్చాలని అపుడు మాత్రమే ఈ ప్రభుత్వంలకు ఒక సార్థకత ఉంటుంది అని అన్నారు. ఈ సమావేశం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్సు వల్లెపు ఉపెందర్ రెడ్డి,వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి యస్ కే నజీర్, జిల్లా నాయకులు నల్లూరి రమేష్, లింగం పల్లి రాజు, మారపాక ఉగ్రయ్య, బచ్చు కోటయ్య, లింగం పల్లి ఓంకార్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావం పై ముఖ్యమంత్రి ఆరా....




**హైదరాబాద్ అక్టోబర్ 29. (అఖండభూమి న్యూస్):** మొంథ తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారుల ద్వారా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి కోతల సమయం కావడంతో, అనేకచోట్ల కల్లాల్లో దాన్యం ఆరబోసిన నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలలోనూ తగిన ఏర్పాటు చేయాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో మొందా తుఫాన్ ప్రభావం అధికంగా ఉండగా, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్ లో గోల్కొండ ఎక్స్ప్రెస్, గుండ్రాతి మడుగు స్టేషన్లో కోణార్క్ ఎక్స్ప్రెస్ నిలిచిపోవడంతో పలు రైలను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారి మళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. తుఫాన్ ప్రభావం అధికంగా ఉన్న జిల్లాలలో ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాల కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లకు, క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం అందించాలని ఆదేశించారు. పూర్తిగా నిలిచిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాలలో లో లెవెల్ బ్రిడ్జిలు, కాచి వేలను పైనుండి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని పోలీస్, రెవెన్యూ అధికారులకు సూచించారు. నో లెవల్ బ్రిడ్జిలు, కాజువేల దగ్గర భారీ కేడ్లు ఏర్పాటు చేసి, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. తుఫాన్ ప్రభావంతో వర్షపు నీరు నిలువ ఉండి దోమలు, తన క్రిమి కీటకాలు విధంబించే అవకాశం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను చేపట్టాలని చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ తగినంత మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. అవసరమైనచోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాణం నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం చోటు చేసుకోకుండా అన్ని శాఖల అధికారులు జాగ్రత్తగా సమన్వయం వహించాలని చెప్పారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, వైద్య ఆరోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖ, ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి, హైదరాబాద్ నగరంలో ప్రజల నుండి వచ్చే వెనతులను జిహెచ్ఎంసి, హైడ్రా, ఎస్ డి ఆర్ ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించి, సమస్య పరిష్కారం కోసం పనిచేయాలని ఆదేశించారు....

# హసలి కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్....



**తుర్కపల్లి అక్టోబర్ 29. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని మూర్తి రామ్ తండా గ్రామపంచాయతీ కి చెందిన మాలోతు హసలి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా హసలి కుటుంబాన్ని పరామర్శించి, బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు శ్రీను నాయక్, ఆలేరు నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బానోతు వినోద్ నాయక్, బి ఎల్ ఓ బానోతు తిరుపతి నాయక్, నాయకులు జయందర్ నాయక్, రవీందర్ నాయక్, జితేందర్ నాయక్, మహేష్ నాయక్, మాలోత్ రవి నాయక్, హసలి ఈ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారం చేసిన మోటకొండూర్ నేతలు....







**మోటకొండూర్ అక్టోబర్ 29. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ గెలుపును కాంక్షిస్తూ బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి, ఓటర్లను కలిసి, నవీన్ యాదవ్ చేతికుర్తి పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, మాజీ జడ్పిటిసి సభ్యులు కొంత మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి...

ఏఐటియుసి టీ జీ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షుడు రవిచంద్ర..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్, వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రవిచంద్ర ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి కి వినతి పత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, సర్వే స్టేషన్, ఎలక్ట్రిషన్, కంప్యూటర్ ఆపరేటర్ గా సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని, ఫణి భద్రత, పిఎఫ్, ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. కార్మికుల మున్సిపల్ లో పనిచేస్తున్న అన్ని రంగాల్లో కార్మికులకు సంవత్సరం సెలవులు, పండగ దినాల సెలవులు, మహిళా కార్మికులకు స్వయంపాలన నిర్దిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కార్మిక జిల్లా అధ్యక్షుడు ఎం లక్ష్మణ్, కామారెడ్డి మున్సిపల్ అధ్యక్షులు నర్సింగరావు, సుదర్శన్, ఆర్ లక్ష్మణ్, జి రాజు, సుదర్శన్, ప్రకాష్, రాజు, రాజేందర్ ,బాబు, ప్రేమలత, వరుణ్, అంబికా, మేఘ, సాయి, వహేబ్, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారులు ఏ పార్టీ సభ్యులో ప్రకటించాలి

నిజాం రజాకార్ల వారసులుగా వ్యవహరిస్తున్నారు..

సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్,



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మాచారెడ్డి మండలంలోని అక్కాపూర్ గ్రామంలో గత 50 సంవత్సరాలుగా కబ్జాలో ఉన్న భూములకు వారికే హక్కు పత్రాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం 2005కు ముందు కబ్జాలో ఎవరైతే ఉన్నారో తెలంగాణ ప్రభుత్వం వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని అయితే ఫారెస్ట్ అధికారులు పంట పొలాలను ధ్వంసం చేస్తూ బోరుబావులను బోరు పంపు సెట్లను పైప్లైన్లను పీకి వేస్తూ అరాచకమైన పద్ధతిలో నిజాం రజాకార్లకు వారసులుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోడు రైతుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుంటే ఫారెస్ట్ అధికారులు పోడు రైతులను ఇబ్బందుల గురి చేస్తూ ఆత్మహత్యలకు పాల్పడే విధంగా ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. తీరు మార్చుకోకపోతే ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. దీనికి ప్రధానంగా కాంగ్రెస్ నాయకులు బాధ్యత వహించాలని ఇక్కడున్న షబ్బీర్ అలీ ,నర్సింగ్ రావులు బాధ్యత తీసుకొని సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జి రమేష్ నర్సింలు నగేష్ కోలపురం బాబు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# జీ ఎన్ ఎం కోర్సులో చేరికలకు గడువు తేదీ పొడగింపు

– జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జయలక్ష్మి



**కొత్తగూడెం అక్టోబర్ 29( అఖండ భూమి న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నుండి తెలియజేయబడినదేమనగ జి ఎన్ ఎం(జనరల్ నర్సింగ్ మిడ్వైఫరీ ) కోర్సులో చేరికలకు గడువు తేదీ 18 అక్టోబర్ నుండి 10 నవంబర్ వరకు పొడిగించబడినది.అందువల్ల అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జయలక్ష్మి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# బిఆర్ఎస్ లో చేరిన తాజా మాజీ ఉప సర్పంచ్....



**గుండాల అక్టోబర్ 29. (అఖండభూమి న్యూస్):** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ భత్తిని రవి గౌడ్ బుధవారం నాడు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన ఆయన ఎరుకల సంఘం మండల అధ్యక్షులు అంగడి కృష్ణ, బుర్ర రాజు తో పాటు 15 కుటుంబాలతో గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా వారికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఖలీల్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరీ గౌడ్, మాజీ జడ్పిటిసి సభ్యులు మందడి రామకృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్ లు పార్టీ కండువాలు మెడలో పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో 24 కోట్ల రూపాయలతో సుద్దాల గ్రామం అభివృద్ధి చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అనంతరం గ్రామంలో అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మొగులాల్, నాయకులు బడక మల్లయ్య, ఐలయ్య, బిక్షం, మహెూదయ, నగేష్, వేణు, తదితరులు పాల్గొన్నారు....

# ఎడతెరిపిలేని వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

యాదగిరిగుట్ట, ఆలేరు మున్సిపల్ కమిషనర్ల పిలుపు..




**ఆలేరు అక్టోబర్ 29. (అఖండభూమి న్యూస్):** బుధవారం నుండి ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ లు ప్రజలను కోరారు. బుధవారం నాడు వేరు వేరుగా నిర్వహించిన కార్యక్రమాలలో వారు మాట్లాడుతూ ఎడతెరిని వర్షాలు ఉంది ప్రజలు తమను తాము రక్షించుకునేందుకు సాధ్యమైనంతవరకు తమ నివాసాలలోనే ఉండాలని కోరారు. అత్యవసర పరిస్థితులను తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని సూచించారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# ఎడతెరిపిలేని వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు



**ఆలేరు అక్టోబర్ 29. (అఖండభూమి న్యూస్):** మెంథా తుఫాన్ కారణంగా బుధవారం నాడు ఉదయం నుండి కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షంతో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. జిల్లా కలెక్టర్, డిసిపి, ఇతర అధికారులు ఎప్పటికప్పుడు వరదలను సమీక్షిస్తూ, సంబంధిత శాఖల అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చర్యలు చేపట్టారు....

# నేడు నిర్వహించే గ్రీవెన్స్ డే ను రద్దు చేసిన కలెక్టర్....



**భువనగిరి అక్టోబర్ 29. (అఖండభూమి న్యూస్):** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రతి సోమవారం నాడు ప్రజా సమస్యలను స్వీకరించి, పరిష్కరించే గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు చెప్పారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ ఎడతెరిపిలేని వర్షాల వలన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయానికి వచ్చి ఇబ్బందులకు గురికా వద్దనే ప్రధాన ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి సహకరించాలని కోరారు....

# గత పాలకుల నిర్లక్ష్యం...అశ్రద్ధ నేడు పట్టణాన్ని ముంచేసింది : మాజీమంత్రి ప్రత్తిపాటి

పట్టణంలో పలుకాలనీలు నీటమునిగి ప్రజలు నిరాశ్రయులు కావడానికి కారణం గత ప్రభుత్వ వైఫల్యాలే.

జిల్లా... నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనంతగా 18 సెం.మీ వర్షపాతం నమోదైంది.

రాష్ట్ర రైతాంగాన్ని కేంద్రం ఉదారంగా ఆదుకుంటేనే మరలా సాగు జరిగి.. వ్యవసాయం మనుగడ సాధిస్తుంది.

పట్టణంలోని పలువార్డులు.. పసుమర్రు ఎస్టీ కాలనీలో పర్యటించి తుపాను సహాయ పునరావాస కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ తో కలిసి పర్యవేక్షించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** గత పాలకులు పట్టణ మరియు పరిసర గ్రామాల్లోని డ్రైనేజ్ వ్యవస్థను బాగు చేయకుండా, అవసరమైన చోట కొత్తగా కాలువల నిర్మాణం చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుతో నేడు మొంథా తుపాను తీవ్రతకు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. బుధవారం ఆయన తుపాను తీవ్రత తగ్గాక పట్టణం మరియు పలు గా్రమాల్లో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తో కలిసి పర్యటించి, సహాయక చర్యలు పర్యవేక్షించారు. పసుమర్రు ఎస్టీ కాలనీ నీటమునగడంతో స్థానికుల్ని సమీపంలోని ప్రభుత్వ పాఠశాలకు తరలించి, భోజన..వసతి ఏర్పాట్లు చేయించారు. అనంతరం పట్టణంలోని డైక్ మెన్ కాలనీ (11వ వార్డు), 17వ, 28 వ వార్డు (శాంతినగర్), 29, 30, 38 వార్డుల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాల్లోని వారికి స్వచ్ఛమైన తాగునీరు, ఆహారం, దుప్పట్లు అందించాలని, ప్రభుత్వం అందించే ప్రతి సాయం వారికి అందేలా చూడాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కాలువలు, ఇతర నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పునర్నిర్మించాలని స్పష్టంచేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

**18 సెం.మీ. వర్షపాతం నమోదైంది...**

జిల్లావ్యాప్తంగా.. మరియు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా 18 సెం.మీ. వర్షపాతం నమోదైందని, గాలులకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడ్డారని ప్రత్తిపాటి తెలిపారు. తుపాను తీరాన్ని తాకే సమయంలో గాలి తక్కువగా ఉండి వర్షం ఎక్కువగా కురిసిందని ప్రత్తిపాటి చెప్పారు. దానివల్ల పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయన్నారు. సంజీవనగర్, శాంతినగర్, వీరముష్టి కాలనీ, జాగుపాలెం, కొండ్రుపాడు, పోలిరెడ్డి పాలెం ప్రాంతాలను వర్షపు నీరు ముంచెత్తిందన్నారు. భవిష్యత్ లో ఇటువంటి పరిస్థితి తలెత్తినప్పుడు మరలా వరదనీరు జనావాసాల్లోకి రాకుండా డ్రైనేజ్ లను బలోపేతం చేయాలన్నారు. పట్టణ శివారు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షపునీరు చేరిందని, దెబ్బతిన్న ఇళ్ల మరమ్మతులకు ప్రభుత్వం నుంచి సాయం అందేలా చూస్తామన్నారు.

**గత పాలకులు పట్టణాభివృద్ధిని నిర్లక్ష్యం చేసినందునే నేడు**

ఈ విధమైన పరిస్థితి భవిష్యత్ లో తలెత్తకుండా ఉండాలంటే పట్టణ డ్రైనేజ్ వ్యవస్థను పునరుద్ధరించా లన్నారు. గత పాలకులు పట్టణాభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, రోడ్లు.. డ్రైనేజ్ ల వంటి కనీస వసతుల్ని కూడా అశ్రద్ధ చేశారని, దాని ఫలితమే ఇప్పుడు ప్రజలకు అనుభవిస్తున్న కష్టాలని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఎంత వర్షం వచ్చినా మున్ముందు ఎక్కడా నీరు నిలవకుండా, పట్టణంలో కురిసిన వర్షపునీరు మొత్తం కుప్పగంజి, ఓగేరు వాగుల్లోకి చేరేలా ఇంజనీర్లను సంప్రదించి డ్రైనేజ్ వ్యవస్థను సమగ్రంగా పునరుద్ధరిస్తామని ప్రత్తిపాటి తెలిపారు. సమస్య తీవ్రతను ముఖ్యమంత్రికి తెలియచేసి, ప్రజల కష్టాలు వచ్చే వర్షాకాలం లోపు పరిష్కారమయ్యేలా చూస్తానని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు.

**పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి.. రైతులకు కోలుకోలేని నష్టం..**

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కేంద్రం తక్షణమే రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని, భవిష్యత్ లో రైతులు మరలా సాగు చేపట్టాలంటే ఈ తుపానుకు దెబ్బతిన్న వారికి సంపూర్ణ న్యాయం చేయాలని ప్రత్తిపాటి కోరారు. అరకొర సబ్సిడీలు.. రాయితీలు కాకుండా పూర్తిస్థాయిలో రైతులకు సాయం అందించి కేంద్రమే ఆదుకోవాలని మాజీమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు శివనాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, ఇనగంటి జగదీష్, జాలాది సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, ఎమ్మార్వో షేక్ మహమ్మద్ హుస్సేన్, డిఇ అబ్దుల్ రహీమ్, జనసేన పట్టణ అధ్యక్షులు మున్నీర్ హసన్, బీజేపీ నాయకులు నెల్లూరి రంజిత్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, కూటమి ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

## తూఫాన్ బాధితులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్





**యానం అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** యానాం నియోజక వర్గంలో తుఫానువల్ల నష్టపోయిన ప్రాంతాలను- పంటపొలాలను బుధవారం పుదుచ్చేరి రాష్ట్ర ఆర్థిక-రెవెన్యూ కార్యదర్శి ఉప్పు కృష్ణమోహన్ ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్,ప్రాంతీయ పరిపాలనాధికారి అంకిత్ కుమార్, తుఫాను ప్రత్యేక అధికారి పుదుచ్చేరి ఉన్నత విద్యాకార్యదర్శి అమన్ శర్మ తదితరులుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కనకాలపేట, మెట్టకూరు, దరియాలతిప్ప, సావిత్రినగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి గొల్లపల్లి బాధితులతో మాట్లాడారు. దరియాలతిప్ప ఆయకట్టు,పరంపేట, కనకాలపేట తదితర ప్రాంతాల్లో వరిపంటకు జరిగిన నష్టం పై రైతులను అడిగి తెలుసుకున్నారు. సావిత్రినగర్ జెట్టీ వద్ద మత్స్యకారులతో మాట్లాడి బోట్లు, ప్రాణనష్టం తదితర వాటి పై అడిగి తెలుసుకున్నారు. తీరప్రాంత గ్రామాల్లో జరిగిన పంట నష్టం మత్స్యకారులు,ఎస్సీ గ్రామాల్లో జరిగిన నష్టం పై వివరాలు నమోదు చేసుకున్నారు. యానాం ను అన్నివిధాలా ఆదుకోవాలి ప్రతీరేషన్ కార్డుకు 5వేల నుండి 10వేల రూపాయలు ఇవ్వాలని,పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కైలాష్ నాథన్ కు మరియు ముఖ్యమంత్రి రంగస్వామికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శరత్ చౌహన్ లకు నివేదిక పంపడం జరిగిందని, తుఫాను మిగిల్చిన నష్టం నుంచి బయట పడేవిధంగా యానాం నియోజకవర్గాన్ని ప్రభుత్వం ఆర్థికసహాయం అందించి అండగా నిలవాలని శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తెలిపారు.. బుధవారం యానాం అత్యవసర పర్యటనకు వచ్చిన పుదుచ్చేరి ఆర్థిక-రెవెన్యూ కార్యదర్శి ఉప్పు కృష్ణ మోహన్ కు నష్టంపై నివేదికను ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల ప్రభుత్వాలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న స్నేహితుడికి హార్దిక సహాయం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మర్రిపాలెం గ్రామానికి చెందిన సంకపల్లి నాన్న బాబు అనారోగ్యంతో ఉన్నాడని తెలిసిన తన స్నేహితులు తనతో గతంలో గొలుగొండ మండలం గొలుగొండ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుకున్న స్నేహితులు మర్రిపాలెం లో గల తన ఇంటికి వచ్చి పదివేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది అంతేకాకుండా స్నేహితులు ఎప్పుడూ నీకు అండగా ఉంటామని ఆయనకు ధైర్యం చెప్పి ఆరోగ్యం కుదుటపటే విధంగా ఆరోగ్య కరమైన జాగ్రత్తలు తీసుకుంటే త్వరలోనే నీవు మెరుగుపడతావని ఆయనకు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో పేదల పెన్నిధి ప్రజా సమస్యలపై నిరంతరం ముందున్న చిట్టియ్య మాస్టర్ చెర్లోపాలెం వీఆర్వో పల్లా మాణిక్యాలరావు టీచర్ దొండ సత్తిబాబు మరియు ఇతర మిత్రులు తదితరులు పాల్గొన్నారు

## పునరావాస కేంద్రంలో గర్భిణీలను బాలింతలను పరామర్శించిన ప్రాజెక్టు డైరెక్టర్ రాధా మాధవి





**చెరుకుపల్లి అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని కావూరు గ్రామంలోని పునరావాస కేంద్రంలోనిగర్భిణీలు ,బాలింతలు, చిన్నారుల పట్ల అంగనవాడి కార్యకర్తలు తగిన శ్రద్ధ వహించాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధా మాధవి అన్నారు. బుధవారం గఅంగన్వాడి కేంద్రాల్లో పర్యటించి అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహార పంపిణీ విధానాన్ని సిబ్బందిని మరియు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పౌష్టికాహారాన్ని సమయానికి కేటాయించిన రీతిలో విధిగా అందజేయాలని ఆమెసూచించారు. ఎక్కడైనా పౌష్టిక ఆహారం పంపిణీలో లోపం ఏర్పడితే ఉపేక్షించేది లేదని తక్షణమే శాఖ పరంగా గట్టి చర్యలు తప్పవని ఆమె సిబ్బందిని హెచ్చరించారు. కార్యక్రమంలో సిడిపిఓ అనసూయ ,అంగన్వాడి కార్యకర్తలుఆశవర్కర్లు ,స్థానికులు, పలువురుపాల్గొన్నారు.

## అనంతగిరిలో మెంతా తుపాను బీభత్సం!!

మండలంలో రెండవ రోజు పర్యటన.

తాత్కాలిక పునరావాస కేంద్రాలు పరిశీలిన.

పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందిస్తాం

-స్వామి నాయుడు,మండల స్పెషల్ ఆఫీసర్,జిల్లా అదనపు ప్రాజెక్ట్ ఆఫీసర్,సమగ్ర శిక్ష.





**అనంతగిరి,అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్. స్వామి నాయుడు రెండవ రోజు అనంతగిరిలో పర్యటించారు. పర్యటనలో భాగంగా అనంతగిరి మండల కొత్తూరు పంచాయతీ, తుఫాన్ ప్రభావిత గ్రామాల ప్రజలతో మాట్లాడి.. తుఫాన్ కు గురైన 14 కుటుంబాల ప్రజలను రైతు భరోసా కేంద్రానికి తరలించి తాత్కాలిక పునరవాసాన్ని కల్పించారు. పక్కనే ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. గ్రామాల్లో తుఫాను వల్ల జరుగుతున్నటువంటి నష్టాన్ని పరిశీలించడానికి వాటిని అధికారులకు నివేదించడానికి పర్యటన చేసారు. తుఫాన్ బాధిత కుటుంబాల పునరావాస కేంద్రం బొర్రా చేరుకుని తుఫాన్ ఉధృతి తగ్గేవరకు ఇక్కడే ఉండాలని తెలియజేశారు. బొర్రా గుహలకు సమీపంలో గల బ్రిడ్జ్ కూలి పక్కన ఉన్న నివాసాలపై వరద నీరుచేరి నివాస గృహాలు పడిపోయాయి. విషయాన్ని తెలుసుకున్న మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్.స్వామి నాయుడు అనంతగిరి తాసిల్దార్ వీరభద్ర చారి రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది చేరుకొని సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఏపీసి వెంట విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది సూరల అచ్చిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## వెర్రిగడ్డ వద్ద ప్రమాద హెచ్చరిక టేపులను ఏర్పాటు చేసిన నాతవరం ఎస్ఐ వైట్ తారకేశ్వరరావు





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల గన్నవరం మెట్ట సమీపంలో గల వెర్రిగడ్డ తుఫాను కారణంగా మధుము కింద చెత్త ఎక్కువగా నిల్వ ఉండటం వల్ల నీరు నిల్వ ఉండి ప్రయాణ శోధకులకు ఇబ్బందికరంగా ఉండడం వల్ల నాతవరం మండల అధికారులు జెసిబి సాయంతో చెత్తను తొలగించారు ఈ వంతెన నర్సీపట్నం తుని ప్రధాన రహదారి కావడంతో వాహనదారులు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ముందుగా నాతవరం పోలీస్ సిబ్బంది నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు శ్రమదానంతో వంతెనకు రెండు ప్రక్కల కర్రలు ఏర్పాటుచేసి వాటికి ప్రమాద హెచ్చరిక టేపులను ఏర్పాటు చేయడం జరిగింది

## రోడ్లపై నిలిచిన వర్షపు నీరు మరియు వృక్షాలను ప్రజలకు ఇబ్బంది లేకుండా తొలగించిన

కావూరు గ్రామ సర్పంచ్ చెల్లి జ్యోతి రవికుమార్





**చెరుకుపల్లి : అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్ )** మండల పరిధిలోని కావూరు గ్రామంలో పడిపోయిన చెట్లను తొలగించడం ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ చెల్లి జ్యోతి రవికుమార్ గ్రామ కార్యదర్శి శ్రీ డో గేంద్ర వి.ఆర్.ఓ శ్రీ శివకుమార్ పాల్గొని ప్రజలకు విబ్బంది లేకుండ చేయటమైనది

## మొంత తుఫాన్ ప్రభావం గుండ్ల కమ్మ బ్రిడ్జికిగండి పర్యవేక్షించిన ఎరిక్షన్ బాబు



**త్రిపురాంతకం అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం ముడివేముల నుండి ఒంగోలు వెళ్లే రహదారిలో ఉధృతంగా పారుతున్న గుండ్లకమ్మ వాగును పరిశీలించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఈ సందర్భంగా నిలిచిపోయిన రాకపోకల దృష్ట్యా బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదిక పంపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. వాగు ఉధృతి కారణంగా జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు

## కోటనందూరు బ్రిడ్జిపై తాండవ నీరు

ప్రజల అప్రమత్తంగా ఉండాలన్న అధికారులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** తుఫాన్ కారణంగా తాండవ జలాశయం లో గల నీరుని గత మూడు రోజులుగా వదిలేయడంతో ఇటు తాండవ నీరు అటు వాగులు వంకలు నుండి వచ్చే నీరు ఏటి ద్వారా వెళుతూ ఉప్పొంగి కోటనందూరు గ్రామానికి గల బ్రిడ్జిపై పొంగిపొర్లుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాకపోకలు సాగించడం సరికాదని అధికారులు హెచ్చరిక జెండాను ఏర్పాటు చేయడం జరిగింది ఈ విషయాన్ని ప్రజలంతా గమనించి ప్రమాద బారిని పడవద్దని తెలిపారు.

## పరిశ్రమల స్థాపనకు భూములు పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**క్రిష్ణగిరి అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** నూతన పరిశ్రమల ఏర్పాటు కోసం తగిన ప్రాంతాలను జిల్లా జాయింట్ కలెక్టర్ నూరూల్ ఖమర్ పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ లు మండలంలో పర్యటించారు. బుధవారం మండలంలోని కంబాలపాడు, సిహెచ్ ఎర్రగుడి, చిట్యాల గ్రామల శివారులో ఉన్న కొండ భూములలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను రెవెన్యూ, పరిశ్రమల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కర్నూలు జిల్లాను పరిశ్రమల కేంద్రంగా మలచేందుకు రాష్ట్ర ప్రభుత్వ%శీ% తగిన చర్యలు చేపట్టింది. ఇందుకోసం జిల్లా పరిధిలో ఉన్న మండలాల్లో ప్రభుత్వ భూములను జాయింట్ కలెక్టర్ తోపాటు పరిశ్రమల అధికారులు అన్వేషిస్తున్నారు. కంబాలపాడు ,సిహెచ్ ఎర్రగుడి, చిట్యాల వరకు ఉన్న కొండ భూములను సర్వే చేసి నివేదికలు పూర్తి చేయాలని జెసి నూరుల్ ఖమర్ స్థానిక రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ రాజేష్, విఆర్వోలు ,గ్రామ సర్వేయర్లు ఉన్నారు.

## పంట బోధి సమస్యను పరిష్కరిస్తాం.

-ఎమ్మెల్యే బండారు.



**ఆలమూరు, అక్టోబర్ 29(అఖండ భూమి న్యూస్):** మండలంలోని జొన్నాడ గ్రామంలో నామాలతోట వారి కాలనీ వద్ద ఎప్పటినుండో ఉన్న పంట బోధి సమస్యను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బుధవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. పంట బోధి సరిగా లేకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు, వర్షాకాల సమయంలో వరద నీరు వల్ల పరిసర ప్రాంతంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఆయన అధికారులతో మాట్లాడి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి), నామాల సూరిబాబు,మేడపాటి రామారెడ్డి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, ఎంపీటీసీ మారిశెట్టి శ్రీనివాస్, తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబు, ఎంపీడీవో ఏ రాజు, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీ ప్రత్యూష, వ్యవసాయ అధికారిణి మీనా,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై నిలిచిన వర్షపు నీరు మరియు వృక్షాలను ప్రజలకు ఇబ్బంది లేకుండా తొలగించిన

బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు పిట్టు శ్రీనివాసరెడ్డి



**చెరుకుపల్లి అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** రెవిన్యూ రిజిస్ట్రేషన్ %డ% స్టాంప్ శాఖ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారి ఆదేశానుసారం అనగాని శివప్రసాద్ గారి ఆధ్వర్యంలో బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు పిట్టు శ్రీనివాస రెడ్డి గారి సారథ్యంలో మొంథా తుఫాన్ ప్రభావం తో రాంభోట్లపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో పడిన వృక్షాలు,రోడ్ల పై నిల్సిన వర్షపు నీటిని ప్రజలకు ఇబ్బంది లేకుండా గ్రామ పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ జెసిబి సహాయంతో తొలగింపు చర్యలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు పిట్ల రాఘవారెడ్డి గారు టిడిపి నాయకులు పూర్ణ కూమార్ జన్ని,పిట్టు సాంబి రెడ్డి,శివయ్య,ఆట్ల తిరుపతా రెడ్డి,పెరుబోయిన పూర్ణ చంద్రారెడ్డి,పిట్ల బ్రహ్మ రెడ్డి, అలుమోలు గోపి ప్రసాద్ రెడ్డి,పిట్టు శివా చంద్ర శేఖర్ రెడ్డి,చందులూరు వీర భద్రయ్య, రతయ్య గోసుల,గ్రామస్తులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రైతులు జాగ్రత్తలు పాటించాలి

వ్యవసాయ అధికారి సుగుణ





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** వరి పంటలకు నష్టం వాటిల్లకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని నాతవరం మండల వ్యవసాయ అధికారిని సుగుణ కోరారు మండల కేంద్రమైన నాతవరం పంచాయతీ కార్యాలయంలో రైతులతో సమావేశం నిర్వహించి అనంతరం పంట పొలాలను సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక వర్షాలు గాలులు కారణం వలన వరి పంట నష్టం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ముందుగా రైతులు పొలాల్లో ఉన్న నీరుని బయటకు వదిలేయాలని గాలులు వలన పంట నేలకు వరిగితే నిలబెట్టి కట్టాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు

## మొంథా తుఫాన్ తాకిడికి కూలిన రేకుల ఇల్లు





**త్రిపురాంతకం అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మండలంలోగత మూడు రోజులుగా మొంత తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాల కారణంగా ఈదురు గాలులకు బుధవారం నాడు స్థానిక త్రిపురాంతకం లోని అంబేద్కర్ కాలనీలో నివాసం ఉంటున్న గొట్టిముక్కల జయ కాంతారావుకు చెందిన రేకుల ఇల్లు కుప్ప కూలిందని దీంతో ఇల్లు కోల్పోయిన తమకు అధికారులు ఆదుకొని న్యాయం చేయవలసిందిగా ఆయన అధికారులను కోరుతున్నాడు

# గౌతమ బుద్ధుని చెంచు కాలనీలో ముందస్తు సహాయ చర్యలు



**యర్రగొండపాలెం అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మెంథా తుఫాన్ ప్రభావంతో యర్రగొండపాలెం మండలంలోని గౌతమ బుద్ధుని చెంచు కాలనీలో నివాసం ఉంటున్న 30 కుటుంబాల వారి ఇల్లు కారుతూ తీవ్ర ఇబ్బంది ఎదురు కుంటున్నారు. మండల తహసిల్దార్ డి మంజునాథరెడ్డి అప్రమత్తమై ముందస్తు చర్యల్లో భాగంగా అక్కడ ఉన్నటువంటి 30 కుటుంబాల వారిని ఐటీడీఏ మల్టీ పర్పస్ సెంటర్ పున రావాస కేంద్రంగా ఏర్పాటు చేశారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో 30 కుటుంబాలకి భోజన సదుపాయం కల్పించారు. తుఫాను ప్రభావం తగ్గేంత వరకు ఇక్కడ నివాసం ఉండాలంటూ ఆదేశించారు. ఈ ప్రాంతంలో గండి చెరువు వాగు నీరు ప్రవాహంతో పారుతున్నట్లు చెప్పారు. ప్రజలందరూ నీళ్లు పారే వాగు వైపు వెళ్లకూడదు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో నాసర్ వలి, టిడిపి నాయకులు పి వెంకట నారాయణ,ఎంపిటిసి మేకల శీను, మేకల బాల కోటయ్య, ముటుకూరు దేవా సహాయం, ఏఎన్ఎం,రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందిలి వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**ప్రత్తిపాడు( అఖంభూమి న్యూస్ అక్టోబర్ 29):** తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు డిమాండ్ చేశారు. తుఫాను ప్రభావం తో ఎవరికి ఇబ్బందులు లేకుండా అధికారులు తగు చర్యలు తీసుకున్నారని నష్టపోయిన ప్రాంతాలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు ఇన్సూరెన్స్ ప్రభుత్వం భరించి రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకొందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు ఇన్సూరెన్స్ లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని రైతులకు ఇన్సూరెన్స్ లేకపోయినా నష్టపరిహారం తక్షణమే అందజేయాలని గిరిబాబు అన్నారు. నియోజకవర్గంలో దెబ్బతిన్న పంటలకు అధికారులు పార్టీ లతో సంబంధం లేకుండా తక్షణమే నష్టపరిహారాన్ని నమోదు చేసి రైతులను ఆదుకోవాలన్నారు.

# కోప్పూరి చిట్టమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మురళీరాజు





5000 రూపాయలు ఆర్థిక సహాయం

**ప్రత్తిపాడు ( అఖండభూమి న్యూస్ అక్టోబర్ 29):** గిరిజన గ్రామం వేళంగి సర్పంచ్ మేకల సుబ్బలక్ష్మి ,సత్యనారాయణ అత్తయ్య కోప్పూరి చిట్టమ్మ ఇటీవల కాలంలో అకాల మరణం చెందినారు వారి కుటుంబాని పరామర్శించి ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు%ఉ% ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో వేళంగి గ్రామం సర్పంచ్ మేకల సత్యనారాయణ కోప్పూరి జోగిరాజు ,కోప్పూరి రాజుబాబు వేళంగి గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు,కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు జువ్వల దొరబాబు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వర్షాలు ఉధృతి తో ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించండి.

సి హెచ్ ఓ ప్రశాంత్ కుమార్ సూచన.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా అక్టోబర్ 29(అఖండ భూమి):** మొంథా గ్ తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాల్లో సీజనల్ గా ప్రబలే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజేంద్రపాలెం సి హెచ్ ఓ ప్రశాంత్ కుమార్ అన్నారు. కొయ్యూరు మండలం పనసలపాడు, పిట్టచలం గ్రామాల్లో బుదవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఇక్కడ ప్రజలకు పలువురికి వైద్య పరీక్షలు జరిపి వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సి హెచ్ ఓ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ మూడు రోజులుగా కురుస్తున్న తుఫాన్ వర్షాల నేపథ్యంలో వాతావరణంలో మార్పులతో సీజనల్ వ్యాధులైన జలుబు, మలేరియా, టైపియెడ్ జ్వరాలతో పాటు ఇతర వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నిత్యం కాచిన నీటిని తాగడంతో పాటు వేడి ఆహార పదార్థాలనే తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ వైద్య శిబిరంలో హెచ్ వి భూలోక, పి హెచ్ ఎన్ భాగ్యలక్ష్మి, ఏఎన్ ఎం సత్యవతి, 104డిఈవో నాని తదితరులు పాల్గొన్నారు.

# భరతమాత సేవలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ ఆర్ ఎస్ ఎస్) కార్యకర్తలు

**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాను కారణంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, జీకే వీధి మండలం, ధారకొండ పంచాయతీలో, తోకరాయి గ్రామస్థులు సుమారు 200 మంది కోసం ధారకొండ హైస్కూల్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పునరావాసం కేంద్రం ఏర్పాటు చేసి, సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టారు. ధారకొండ సచివాలయంలో పోలీస్, రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేశారు. ఇందులో భాగంగానే ధారకొండ శాఖ, చింతపల్లి ఖండ (ఆర్ఎస్ఎస్) రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శాఖ ఆధ్వర్యంలో గణవేష్ ( యూనిఫాం) ధరించి తుఫాన్ బాధితులను పరామర్శించి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో స్వయం సేవకులు బాధితులకు మధ్యాహ్నం భోజనాలు కూడా అందజేశారు. ఈ సహాయక సేవా కార్యక్రమంలో ధారకొండ నుండి అధిక సంఖ్యలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెంథా తుఫాన్ ప్రభావంతో జన్మించిన ఆడబిడ్డ



**యర్రగొండపాలెం అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని కంకణాలపల్లి గ్రామానికి చెందిన పావని అనే గర్భిణీ మహిళలకు తీవ్రంగా ప్రసవ నొప్పులు రావడంతో ఆమె కుటుంబ సభ్యులు అంబులెన్స్ కి ఫోన్ చేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మెంథా తుఫాన్ ప్రభావంలో వైద్య శాఖ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉన్నట్లు డాక్టర్ జోహార్ అన్నారు. అంబులెన్స్ తోపాటు డాక్టర్ జోహార్ కంకణాలపల్లి చేరుకొని హుటాహుటిన యర్రగొండపాలెం ప్రభుత్వం ఏరియా వైద్యశాలకు తీసుకువచ్చారు.యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యా వెంటనే సిబ్బందితో గర్భిణీ మహిళకు అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించారు. ఆపరేషన్ అనంతరం గర్భిణీ మహిళకు ఆడ శిశువు జన్మించింది.దీనితో తల్లికి బిడ్డకి ఎలాంటి అపాయం జరగలేదు మహిళ కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఏరియా వైద్యశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యా, డాక్టర్ శివానందన్, డాక్టర్ వెంకటేష్, సావిత్రి, జోసెఫ్, నాగజ్యోతి, కోటి, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైపాలెంలో ఉచిత వైద్య శిబిరం



**యర్రగొండపాలెం అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మెంథా తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి యర్రగొండపాలెం సర్పంచి అరుణ బాయి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్టీ కాలనీలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు.70 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రేణుక మాట్లాడుతూ మెంథా తుఫాన్ ప్రభావంతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నట్లు చెప్పారు. కాబట్టి ప్రజలందరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని తెలిపారు.పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, మహిళా పోలీస్ రాధా దేవి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మీ ప్రసన్న, ఆశ వర్కర్ టివి రమణ అంగన్వాడి టీచర్ శాంతి భాయి, వైసిపి మైనారిటీ నాయకులు షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట వరద ప్రాంతాల్లో కలెక్టర్ కృత్తికా శుక్ల పర్యటన

చిలకలూరిపేటలో అధికారులు సమన్వయంతో పని చేశారు..






**చిలకలూరిపేట అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాన్ ప్రభావంతో పల్నాడు జిల్లాలో నమోదైన భారీ వర్షాల నేపథ్యంలో చిలకలూరిపేట నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాలను బుధవారం జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి పర్యటించారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సగటు వర్షపాతం 86 శాతం నమోదైందని తెలిపారు. చిలకలూరిపేట పురుషోత్తమపట్నంలో 200 మిల్లీమీటర్లు, ఎడ్లపాడు మండలంలో 170 మిల్లీమీటర్లు, నాదెండ్ల మండలంలో 130 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వివరించారు.జిల్లాలో ప్రస్తుతం 22 చోట్ల వాగులు పొంగిపొర్లుతున్నాయని, వాహనాలను ట్రాఫిక్ డైవర్షన్ చేసి సురక్షితంగా తరలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం వర్షపాతం తగ్గిందని, అధికారులు మూడు రోజులుగా నిరంతరంగా ఫీల్డ్‌లో పనిచేస్తూ పరిస్థితిని నియంత్రణలో ఉంచారని ఆమె వివరించారు.చిలకలూరిపేట పట్టణంలో అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్ల నీటి మిగులు త్వరగా బయటికి వెళ్లిందని, నీరు తగ్గిన తర్వాత పట్టణంలో శానిటేషన్ కార్యకలాపాలు వెంటనే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ తుఫాన్ ప్రభావంతో ఎవరికి ఎటువంటి ప్రమాదాలు జరగలేదని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లాలో సుమారు 4,000 హెక్టార్ల వ్యవసాయ భూములు నీటమునిగిపోయినట్లు నమోదు అయిందని తెలిపారు. ప్రస్తుతం పంటచేలలో నీరు నిల్వ ఉంటే పంటలకు ప్రమాదం ఉంటుందని, లేనిపక్షంలో నష్టం పెద్దగా ఉండదని కలెక్టర్ వివరణ ఇచ్చారు. ముఖ్యంగా మిర్చి, పత్తి వంటి పంటలకు నీరు ఎక్కువగా నిలిచిన ప్రదేశాల్లో నష్టం సంభవించే అవకాశం ఉన్నదన్నారు. పంటలపై పూర్తి సమాచారం రేపటికి లభిస్తుందని కలెక్టర్ కృత్తికా శుక్ల వెల్లడించారు.

**పునరావాస కేంద్రంలో వైద్య శిబిరం పరిశీలనజిల్లా కలెక్టర్ కృతికా శుక్లా**

చిలకలూరిపేట: తుఫాను ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం పట్టణంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని మరియు అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా బుధవారం పరిశీలించారు. వీరితో పాటు తాసిల్దార్ మహమ్మద్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు, మున్సిపల్ డి.ఈ.ఈ.అబ్దుల్ రహీం, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# 25వ వార్డు జాగుపాలెం దిగువ యానాది కాలనీ లో 40 కుటుంబాలకు జనసేన అండ

నియోజకవర్గ జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ చేతుల మీదుగా

రూ. 20 వేల విలువైన కూరగాయలు, దుప్పట్లు పంపిణీ



**చిలకలూరిపేట అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని జాగుపాలెం ప్రాంతంలో నివసిస్తున్న సుమారు 40 కుటుంబాలకు నియోజకవర్గ జనసేన నాయకులు పెద్ద మనసుతో అండగా నిలిచారు. నియోజకవర్గ జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ చేతుల మీదుగా రూ. 20,000 విలువ గల కూరగాయలు మరియు దుప్పట్లను వారికి పంపిణీ చేశారు.శీతాకాలం మరియు నిత్యావసరాల కొరతను దృష్టిలో ఉంచుకుని, చరణ్ తేజ స్వయంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారికి దుప్పట్లు, కూరగాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్ మరియు ఇతర జన సైనికులు కూడా పాల్గొన్నారు.సేవే లక్ష్యంగా జనసేన పార్టీ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నేతలు ఈ సందర్భంగా తెలియజేశారు. నిరుపేద కుటుంబాలకు చేసిన ఈ సహాయాన్ని జాగుపాలెం వాసులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో 25 వార్డు కౌన్సిలర్ తోట నాగలక్ష్మి, సురేష్, జన సైనికులు, వీర మహిళలు తదితరులు ఉన్నారు.

# వైబి అగ్రహారంలో పునరావాస కేంద్రం ఏర్పాటు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల వైబి అగ్రహారంలో తుఫాను కారణంగా పునరావాస కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది . వర్షాలు ఎక్కువగా పడటం వల్ల లోటత్తు ప్రాంతంలో గల ప్రజలను అప్రమత్తం చేసి పునరావాస కేంద్రాల్లో పెట్టి వారికి వసతి ఏర్పాటు చేసి వారిని సురక్షితంగా ఉంచారు ఈ కార్యక్రమంలో గన్నవరం కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేవుడు వీఆర్వో బి శేషు తెలుగుదేశం పార్టీ నాయకులు రామకృష్ణ బిజెపి నాయకులు మురళి జనసేన పార్టీ నాయకులు బైన మురళి అంగన్వాడి వర్కర్స్ ఆశ వర్కర్స్ విద్యుత్ శాఖ సిబ్బంది వివిధ శాఖల అధికారులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# బాపట్ల జిల్లాకు రక్షణ కవచం ఈ ఇద్దరే

కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

ఎస్పీ ఉమామహేశ్వర్




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాను నుంచి బాపట్ల జిల్లాను రక్షించడంలో కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఎస్పీ ఉమామహేశ్వర్ కీలక పాత్ర పోషించారు. బాపట్ల జిల్లా తుఫాను ప్రభావం మొదలైనప్పటి నుంచి జిల్లా యంత్రాంగాన్ని వీరు ఉరుకులు పరుగులు పెట్టించారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లారుఫలితంగా ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా నియంత్రించగలగడంలోఈ ఇద్దరూ సఫలీకృతలయ్యారు. వీరిపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తున్నాయి.

# మోందతుఫాన్ కారణంగాఅన్నప్రసాద వితరణ



**శ్రీశైలం అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు పడుతుండడంతో శ్రీశైలానికి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ కారణంగా దేవస్థానం భక్తులకు శిఖరేశ్వరం, బస్టాండులలో అన్నప్రసాదాలను అందజేస్తోంది. కార్యనిర్వహణాధికారి వారు యం.శ్రీనివాసరావు, శిఖరేశ్వరం వద్ద ఈ అన్నప్రసాద పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడుతున్నాయన్నారు. ముందుజాగ్రత్తచర్యలలో భాగంగా అధికారులు శ్రీశైలానికి వాహనాల రాకపోకలను నిలిపివేయడం జరిగిందన్నారు. ఈ కారణంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు శిఖరేశ్వరం మరియు బస్టాండులలో అన్నప్రసాదాలు అందజేస్తున్నామన్నారు. ఈ మధ్యాహ్నం నుంచి బిస్కెట్లను కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. అదేవిధంగా యాత్రికులందరు కూడా అధికారుల సూచనల మేరకు సమయానుసారంగా వారి ప్రయాణాలను సాగించి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరాలని సూచించారు. ఈ అన్నప్రసాద వితరణలో ఉదయం పులిహోరతో పాటు అల్పాహారంగా ఉప్మా కూడా అందజేయబడింది. అదేవిధంగా మధ్యాహ్నం సాంబారన్నం,పెరుగన్నం అందజేయబడుతున్నాయి.

# మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రౌతులపూడి మండలంలో ఉన్న పలు గ్రామాలు పర్యటించిన ఎమ్మెల్యే సత్యప్రభ





**రౌతులపూడి అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రౌతులపూడి మండలంలోని గ్రామాలను ఎమ్మెల్యే సత్య ప్రభ సందర్శించారు. బంగారయ్యపేట, మల్లంపేట గ్రామాల సమీపంలో ప్రమాదకరంగా ప్రవహిస్తున్న ఏలేరు కాలువ పరిస్థితిని పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు ఏలేరు కాలువ ఉద్ధృతంగా ప్రవహించడంతో గండి పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సత్య ప్రభ గుర్తించి, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తరువాత రౌతులపూడి మండలంలో సుమారు 3000 ఎకరాలకు సాగునీరు అందించే సత్రం కాలువ, బల్లకట్టు, బంగారుకట్టు ప్రాంతాలను ఎమ్మెల్యే పరిశీలించారు. శిథిలావస్థకు చేరుకున్న నిర్మాణాల ఆధునీకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ములగపూడి లో వర్షం, ఈదురుగాలుల కారణంగా కూలిపోయిన ఒక గృహాన్ని ఆమె పరిశీలించారు. బాధిత కుటుంబానికి బియ్యం, నిత్యావసర వస్తువులు, మరియు ఆర్థిక సహాయం అందజేసి, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



**శ్రీశైలం అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

# మోందతుఫాన్ కారణంగాఅన్నప్రసాద వితరణ







**శ్రీశైలం అక్టోబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు పడుతుండడంతో శ్రీశైలానికి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ కారణంగా దేవస్థానం భక్తులకు శిఖరేశ్వరం, బస్టాండులలో అన్నప్రసాదాలను అందజేస్తోంది. కార్యనిర్వహణాధికారి వారు యం.శ్రీనివాసరావు, శిఖరేశ్వరం వద్ద ఈ అన్నప్రసాద పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడుతున్నాయన్నారు. ముందుజాగ్రత్తచర్యలలో భాగంగా అధికారులు శ్రీశైలానికి వాహనాల రాకపోకలను నిలిపివేయడం జరిగిందన్నారు. ఈ కారణంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు శిఖరేశ్వరం మరియు బస్టాండులలో అన్నప్రసాదాలు అందజేస్తున్నామన్నారు. ఈ మధ్యాహ్నం నుంచి బిస్కెట్లను కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. అదేవిధంగా యాత్రికులందరు కూడా అధికారుల సూచనల మేరకు సమయానుసారంగా వారి ప్రయాణాలను సాగించి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరాలని సూచించారు. ఈ అన్నప్రసాద వితరణలో ఉదయం పులిహోరతో పాటు అల్పాహారంగా ఉప్మా కూడా అందజేయబడింది. అదేవిధంగా మధ్యాహ్నం సాంబారన్నం,పెరుగన్నం అందజేయబడుతున్నాయి.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559